నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

అభివృద్ధి వెంటే తెలంగాణ ప్రజానీకం : ఎమ్మెల్యేపెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ పథకాలు, అభివృద్ధి వైపే దేశమంతా చూస్తోందని తెలంగాణ ప్రజానీకం టీఆర్ఎస్ వెంటే నిలుస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పరిచే సమర్ధుడైన నాయకుడి పాలనలోనే సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రజానీకం బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఎమ్మెల్యే సమక్షంలో నెక్కొండకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజన హరికిషన్, సొసైటీ చైర్మన్ మారంరాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, పిపి అబ్దుల్ నభి, ఉపసర్పంచ్ వీరభద్రం చెన్నకేశవరెడ్డి, శివకుమార్ ,శ్రీనాథ్, రాజు, సాంబయ్యలు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో రాజకీయం చేయవద్దు

నవతెలంగాణ-చెన్నారావుపేట

గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యే రాజకీయంగా జోక్యం చేసుకోవద్దని అవినీతిని ప్రోత్సహించడానికే నా చెప్పాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ కోసం గ్రామాలలో తీసిన డ్రాలకు విరుద్ధంగా ఎమ్మెల్యేల జోక్యం చేసుకొని తమ పార్టీ నాయకులకు సీరియల్ ప్రకారం కాకుండా పేర్లు రాసి పంపిస్తున్నారని వీరికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఈ విధానాన్ని వలన గ్రామాలలో ఐక్యత ఉన్న కులాన్ని దెబ్బతీసి,అల్లర్లు సూచించడం కోసం,ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని దీన్నివెంటనే ఎమ్మెల్యేలు ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే రానున్న ఎన్నికలలో గొల్లకురుమల అగ్రహానికి ఎమ్మెల్యేలకు తప్పదని హెచ్చరించారు. అనేక సందర్భాల్లో ఆందోళన పోరాటాల నిర్వహించిన ప్రభుత్వం స్పందించకపోవడ మంటే దళారులు, అవినీతిపరులను ప్రోత్సహించడమేనని తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి వరంగల్‌లో 532 టీచర్ పోస్టులు భర్తీ..?

పట్టభద్రుల ఎదురుచూపులు... టీచర్ల పదోన్నతులు, బదిలీలపై స్పష్టత కరువు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 532 టీచర్‌పోస్టులను భర్తీచేసే అవకాశాలు న్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల్లో 532 పోస్టులను భర్తీ చేయడానికి విద్యా శాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పోస్టుల్లో చేర్పులు, మార్పులు చేసే అవకాశాలు లేకపోలేదు. ఉపాధ్యాయ సంఘాలు ఎన్నిమార్లు డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో స్పందించలేదు. శాసనసభ ఎన్నికలుసమీపించడంతో ఉపాధ్యాయుల్లో వున్న ప్రభుత్వ వ్యతిరేకతను కొంతమేరకు తగ్గించే ఉద్దేశంతోనే తాజాగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను చేపట్టిందని నేతలుభావిస్తున్నారు. ఇదిలావుంటే ఇప్పటి వరకు జిల్లాల్లో డిఇవోలకు ఎలాంటిఆదేశాలు రాకపోవడం గమనార్హం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇప్పటి వరకు టీచర్ల భర్తీ జరుగలేదు. ఎన్నోమార్లు బీఈడి పట్టభద్రులు ఆందోళనలకు దిగినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. త్వరలోనే శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీచర్ల ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఖాళీల భర్తీకి విద్యా శాఖాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనేనినాదంతో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు కీలకపాత్ర పోషించారు. గత పదేండ్లుగా నియామకాలు జరిగితే ఉద్యోగాలు లభిస్తాయని ఆశగా ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలింది. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వంలో టీచర్ల భర్తీ విషయంలో కదలిక రావడంతో నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5వేల పైలుచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం లీకు వదిలింది.



ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 532 పోస్టులను భర్తీ చేసే అవకాశముంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో ఖాళీలకు సంబంధించి సంబంధిత డీఈవోలు, సిబ్బంది కసరత్తు చేసినట్లు తెలుస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా 138 పోస్టులను భర్తీ చేయాల్సి వుంది. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో 125 పోస్టులు భర్తీ చేయాల్సి వుంది. మిగతా జిల్లాల్లో పోస్టులు తక్కువగానే వున్నాయి. హన్మకొండ జిల్లాలో కేవలం 54 పోస్టులే వుండడం గమనార్హం.

జిల్లా	ఎస్ఏ	ఎస్జీటీ	ఎల్‌పి	పీఈటి	మొత్తం
వరంగల్	56	55	21	6	138
హన్మకొండ	21	21	5	7	54
జనగామ	23	29	17	7	76
భూపాలపల్లి	12	38	17	7	74
మహబాద్	35	69	19	2	125
ములుగు	16	33	15	1	65
మొత్తం	163	245	94	30	532

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై నో క్లారిటీ..

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై ఇప్పటి వరకు జిల్లాల్లో ఎలాంటి స్పష్టత లేదు. గురువారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వుంటాయని ప్రకటించినా, శుక్రవారం సాయంత్రం వరకు ఈ మేరకు షెడ్యూల్‌ను విడుదల చేయలేదు. దీంతో పదోన్నతులు, బదిలీ లపై ఉపాధ్యాయులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వం లీకులు ఇవ్వడం అనంతరం పెండింగ్‌లో పెట్టడం ఆనవాయితీగా మారిందని ఉపాధ్యాయులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆదేశాలు రాలేదు.. : హన్మకొండ డీఈవో డాక్టర్ అబ్దుల్ హై

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు. పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు తక్కువగానే వుంటాయి. హెడ్ మాస్టర్ల పోస్టులు ఎక్కువుండే అవకాశముంది. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు అందగానే ప్రక్రియ ప్రారంభిస్తాం.

మౌనం వీడి నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

ప్రత్యక్షంగాని లేదా పరోక్షంగాని ఆకతాయిలతో లైంగిక వేధింపులకు గురవుతున్న అమ్మాయిలు, మహిళలు ఇకనైనా మౌనంవీడి నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ మహిళలకు సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీటీమ్స్ పనితీరుపై పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ తెలంగాణ ఉమెన్ సేఫ్టీ విభాగం అధ్వర్యంలో పనిచేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ యువతులు, మహిళల రక్షణకై నిరంతరం శ్రమిస్తున్నారని ముఖ్యంగా ఆన్లైన్, ఆఫ్‌లైన్ ఎక్కడైనా, ఎప్పుడైనా అమ్మాయిలు, మహిళలను వేధించే ఆకతాయిల పట్ల వరంగల్ షీ టీమ్స్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తునే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. షీ టీమ్స్ పనితీరుపై మహిళలకు మరింత నమ్మకం పెరగడంతో ఆకతాయిలపై మహిళలు,యువకులు చేస్తున్న ఫిర్యాదుల సంఖ్య ఘణనీయంగా పెరిగిందని. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు 31 తేదీ వరకు 208 ఫిర్యాదులు అందగా.. విచారణ అనంతరం 21 మంది పోకిరీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 134 మంది అరెస్టు చేయగా, 105 మందిపై పెట్టీ కేసులు నమోదుకాగా, 82మందికి షీ టీం కార్యాలయములో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. గడిచిన ఆగస్టు మాసంలో 25ఫిర్యాదులు రాగా, ఇద్దరిపై క్రిమినల్ కేసులు, 15 మంది పెట్టీ కేసులు మరో 8మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. షీటీమ్స్‌పై మరింత అవగాహన కల్పించేందుకుగాను రైల్వేస్టేషన్, బస్టాండ్, ఆలయాలు, పబ్లిక్ గార్డెన్స్, పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్‌మాల్స్ వద్ద షీ టీమ్స్ అధ్వర్యంలో మహిళల భద్రతకోసం తీసుకుంటున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయని పేర్కొన్నారు.

ఈ సంవత్సవం ఇప్పటి వరకు 134పైగా అవగాహన సదస్సులతోపాటు ప్రత్యేక పోస్టర్లు, బ్యానర్లను కూడా రూపొందించడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో షీటీం బృందాలు పనిచేస్తున్నాయని. ఇన్స్పెక్టర్ నేతృత్వంలో ఒక మహిళతో సహా ముగ్గురు ఎస్ఐలు, ఒక ఎఎస్ఐ నలుగురు హెడ్‌కానిస్టేబుళ్ళు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్ళతో పాటు ఒక మహిళా హోం గార్డు పనిచేస్తారన్నారు. ఇకపైఎవరైనా ప్రత్యక్షంగాని, పరోక్షంగాని లేక సామాజిక మాధ్యమాల్లో మహిళలు, యువతులు లైంగిక వేధింపులకు గురైనా తక్షణమే షీ టీమ్స్ నంబర్లు 8712685142, 8712685270 లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాలలో సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా శిక్ష ణ తరగతుల్లో మొదటిరోజు సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ.రమణ 'చారిత్ర భౌతికవాదం' అనే అంశంపై బోధించారు. అనంతరం ముఖ్య అతిథిగా రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ సంపదను కారు చౌకగా ఆదానీ, అంబానీలకు అప్పగించారన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలు వస్తున్నాయని వంటగ్యాస్‌ధరలను కొంతమేర తగ్గించి తిరిగి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ప్రజలు చైతన్యవంతులై నియంత మోడీని ఇంటికి పంపాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి పోరాడాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఈసంపెల్లి బాబు,కొరబోయిన కుమారస్వామి, నలిగంటి రత్నమాల, జిల్లా కమిటి సభ్యులు నమిండ్ల స్వామి, అనంతగిరి రవి, నాయకులు ఎం. ప్రత్యూష, కంది కొండ రాజు, పరికి మధుకర్, బుర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకి సంక్షేమ పథకాలు : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11, 29వ డివిజన్లలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ పాటు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ 2009లో శాస నసభ్యుడిగా గెలిపించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, టికెట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేశానన్నారు. 2009 కంటే ముందు కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు నా డివిజన్‌కు రూ.50వేల నిధులు తీసుకురానటువంటి పరిస్థితిఅని, 2009లో కూడా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.5లక్షలు కూడా తీసుకురానటువంటి పరిస్థితి అని తెలంగాణ వచ్చిన తరువాత ఒక్కొక్క డివిజన్‌కు రూ.50కోట్ల నిధులతో అన్నిరకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియని కొత్త కొత్తకాలనీలు కొత్త కొత్త సమస్యలు ఉంటాయని అన్నిటిని అధిగమిం చి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కష్టకాలంలో ఎల్లపుడూ ప్రజల మధ్యలో ఉండేది బీఆర్ఎస్ శ్రేణులు, గులాబీ కార్యకర్తలన్నారు.

40 ఏళ్ల క్రితం ఈ నియోజకవర్గంలో పేద వారంద రికీ ప్రభుత్వ స్థలాలు, శిఖం భూము లు, చెరువు శిఖాలు,దేవాలయాల భూములలో కమ్యూనిస్టులు గుడి సెలు వేయించే వాళ్ళని, ప్రస్తుతం ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మగౌరవంతో ఆ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మేము ఎవరిని కూడా విస్మరించలేదని, భద్రకాళి చెరువుకు మత్తడిపడితే అక్కడ ఉన్నటువంటి ప్రజలకు తప్పుడు సమాచారం సోషల్‌మీడియా ద్వారా ఇచ్చి భయభ్రాంతులకు గురి చేసినటువంటి సోషల్ మీడియా నాయకులకు తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. కేంద్రం నుండి పైసా తీసుకురానటువంటి వారు ఇక్కడ అనేక ఆకృత్యాలకు పాల్పడుతున్నారని నాసహనాన్ని పరీక్షించవద్దన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి సోషల్ మీడియా, పేపర్ టైగర్స్ ఎటుపోయారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి 46వేల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉన్నానన్నారు. అప్పుడు జాడపత్తా లేని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయం దగ్గరికి వచ్చే వరకు ప్రజల్లో ఆగం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్ని అసత్యప్రచారాలు చేసినా కూడా మూడోసారి ముఖ్య మంత్రి కేసీఆర్‌అని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ నియోజకవర్గంలోని 11, 29వ డివిజన్లలో రూ.61.48కోట్లపనులు జరిగాయని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు.

ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు సైతం పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు 250 కోట్ల అభివద్ధి నిధులు ఇచ్చి పట్టణాన్ని ఆదుకున్నాడని అన్నారు. అనంతరం కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ,మేయర్ గుండు సుధారాణి , కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ గారు, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ ,మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

'డబుల్స్' పంపిణీలో హైకోర్టు ఆదేశాలు పాటించాలి

సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండలోని న్యూశాయంపేటలో డబుల్ బెడ్రూం ఇండ్లను కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నేతలు సందర్శించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ శాయంపేట డబుల్ బెడ్రూం ఇండ్ల స్థలాలకు దళితుల భూములను తీసుకున్నారని, అనేక ఏండ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూమిని వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నాటి టిఆర్ఎస్ నేతలు శంకుస్థాపన చేయించారన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లకు భూములు కోల్పోయిన దళితులకు నిర్మించిన డబుల్ బెడ్రూంఇండ్లను పంపిణీ చేయాలని చక్రపాణి డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన దళితులు టిఆర్ఎస్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించడంతో భూములు కోల్పోయిన దళితులకు ఇండ్లివ్వాలని ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పు ప్రతులను వెంటనే వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు, హన్మకొండ జిల్లా కలెక్టర్, కాజీపేట తహశిల్దార్‌లకు ఇవ్వడం జరిగిందన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ బాధ్యత వహించి న్యూశాయంపేట దళితులకు న్యాయం చేయాలని కోరారు. కాజీపేట మండల సిపిఐ(ఎం) నాయకులు తొట్టె మల్లేశం మాట్లాడుతూ శాయంపేటలో దళితులకు డబుల్ బెడ్రూం ఇండ్లను ఇవ్వకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. భూములను లాక్కొని దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. భూములను కోల్పోయిన దళితులకు న్యాయం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జంపాల రమేష్, చంటి రవి, వస్కుల మల్లేశం, కొట్టెశివ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న పొరుగుసేవ ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఐక్యవేదిక కోర్‌కమిటీ నాయకులు బానోతు నెహ్రూచందునాయక్, బత్తిని సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆర్ ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన వరంగల్ నగరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనేక సందర్భలలో స్వయంగా ఇచ్చిన మాట ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో గత 20 ఏళ్లపైబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్స్,(2వ ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు , ఎన్‌హెచ్ఎంలో పని చేస్తున్న అన్ని క్యాడర్స్ ఉద్యోగులు) ఔట్సోర్సింగ్ అన్ని కేడర్స్ ఉద్యోగులను సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న దాదాపు 16 వేల పైబడి(ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్,బస్తీ ,పల్లె దావఖానాలు,ఆర్‌బిఎస్‌కే,ఆయుష్,యూపీహెచ్ఎస్సి,104, టీ హబ్, ఐడిఎస్పి,ఎస్ టి ఎల్ స్,డైక్,, బ్లడ్ బ్యాంక్, ఎన్ ఆర్ సి కౌన్సిలర్స్,ఎన్ సి డి, ఇంకా అన్ని కాడర్స్)ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే హెల్త్ ఇన్సూరెన్స్,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ సమావేశం లో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గుగులోత్ వీరేందర్, కె విద్యా సాగర్, హనుము నాయక్, కె.సంపత్, డి రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సిఐ

నవతెలంగాణ-శాయంపేట

ఆగస్టు 1 నుండి 9 వరకు పరకాల అదాలత్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని, కోర్టు కేసులు ఉంటే కోర్టుకు హాజరై వాటిని కాంప్రమైజ్ చేసుకుని కేసులను పరిష్కరించుకోవాలని శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్, ఎస్ఐ దేవేందర్ లు శుక్రవారం తెలిపారు. శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ ఉచిత న్యాయసేవ అధికార సంస్థ అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, వివాహ సంబంధానికి, దొంగతనాలకు సంబంధించిన కేసులతోపాటు, రాజీ పడదగు కేసులు ఈ నేషనల్ లోక్ అదాలతో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుదారులు, నేరస్తులు అందరూ ఆధార్‌కార్డు తీసుకొని పరకాల కోర్టుకు రావాలని వారు తెలిపారు. గొడవలు వద్దని రాజీలేముద్దని, వివాదాలు పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, కలిసి ఉంటామని నిర్ణయానికి వస్తే సమస్య సమిసిపోతుందని, వివాదాలు కావాలా, రాజీలు కావాలా తేల్చుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. నేషనల్ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన హంటర్ రోడ్డు వాసులు

నవతెలంగాణ-మట్టెవాడ



వరద ముంపుకు గురికాకుండా హంటర్ రోడ్డు బొంది వాగు ప్రాంతానికి 158 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు గాను 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాలైన సాయినగర్, బృందావన్, ఎన్టీఆర్ సంతోషిమాత కాలనీవాసులు శుక్రవారం కార్పొరేటర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలిసి కతజ్ఞతలు తెలిపి బొకే ఇచ్చి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ తూర్పు ముంపుకు గురి కాకుండా ఇప్పటికే చర్యలు చేపట్టి శివనగర్ లో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం జరిపి ముంపుకు గురికాకుండా చూసారనీ అన్నారు.

బీసీలను అణిచివేస్తున్న పార్టీలను సమాధి చేయండి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్

నవతెలంగాణ-హనుమకొండ

బీసీలను రాజకీయంగా అణివేస్తున్న రాజకీయ పార్టీలను సమాధి చేయాలని బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 10న రాష్ట్ర రాజధానిలో హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్స్‌లో జరిగే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని శుక్రవారం హన్మకొండ కాకతీయ హరిత హోటల్లో బీసీ సింహ గర్జన పోస్టర్‌ను సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ మాట్లాడుతూ బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలను సమాధి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కాలని 'బీసీల సింహగర్జన' పేరుతో 3లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాల నుండి బీసీ కులాలకు చెందిన వాళ్ళు ఇంటికో వ్యక్తి, ఊరికి ఒక వాహనంతో సభకు స్వచ్ఛందంగా తరలివచ్చి బీసీల సత్తాచాటాలని పిలుపునిచ్చారు. మొన్న బీఆర్ఎస్ ప్రకటించిన సీట్లలో బీసీలకు చాలా అన్యాయం జరిగింది అని అన్నారు. బీసీల ద్రోహి బీఆర్ఎస్ అన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 23



సీట్లు, 5శాతం ఉన్న రెడ్లకు 40 సీట్లు, అరశాతం (0.5శాతం) ఉన్న వెలమలకు 11 సీట్లు ఇచ్చి మిగితా అన్నిఅగ్రవర్ణాలకు ఒకొక్క సీటు ఇచ్చిన కెసిఆర్, మరి బీసీలలో ఉన్న 133 కులాలలో కేవలం 5 కులాలకు మాత్రమే 23 సీట్లు ఇచ్చి మిగితా 127 బీసీ కులాలకు ఒక్కసీటు ఇవ్వకుండా మొండి చేయి చూపి, బీసీల వ్యతిరేక పార్టీగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పుడు ప్రకటించిన సీట్లను సవరించి బీసీలకు సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా బీసీల జనాభాప్రకారం సీట్లు ప్రకటించాలని, స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఉమ్మడి రాష్ట్రం నుండి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ బీసీలకు ముఖ్యమంత్రి పీఠం ఇవ్వలేదని, త్వరలో జరిగే ఎన్నికల్లోనైనా ప్రధాన రాజకీయ పార్టీలు జనాభాలో అధిక భాగం ఉన్న బీసీలకే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సెప్టెంబర్ 10న, జరిగే బీసీల సింహగర్జనకు 30 వేల మంది తరలి వచ్చే విదంగా సిద్ధమవుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ, బీసీఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి రాజమౌళి, పద్మశాలీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లెపు సమ్మయ్య, గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా. చిర్ర రాజు గౌడ్, రజక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి రమేష్, మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్ మేరు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు బచ్చు ఆనందం, అన్నారపు యాకయ్య, తమ్మేలా శోభ రాణి, సులోచన, తౌటం రవీందర్, దాడి రమేష్ యాదవ్, పంజల మధు గౌడ్, తాళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో తాత్కాలిక అధ్యాపకుల నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి దేవి శుక్రవారం తెలిపారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను నేరుగా శాయంపేట సాంఘిక సంక్షేమ గురుకులంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, 55 శాతం మార్కులతో బీఈడీ, అర్హత ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఇసుక డంపింగ్ కేరాఫ్ కేయూ బైపాస్

కేయూ బైపాస్ రోడ్డు ఆనుకుని నాలా వెంట డంప్ చేసిన ఇసుక, కంకర

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారీ వాహనాలతో రద్దీగా ఉం డే హనుమకొండలోని కేయూ బైపాస్ రోడ్ ఇసుక దందాకు నిలయంగా మారింది. కేయూ నుంచి పెద్దమ్మగడ్డకు వెళ్లే దారిలో మొదటి గేట్, హను మాన్ జంక్షన్, కొత్తూరు క్రాస్, పెద్దమ్మగడ్డ సమీ పంలోని బ్రిడ్జివద్ద, ప్రధాన నాలా వెంట ఇసుక, చేసే కంకర డంపింగ్ చేస్తున్నారు. వ్యాపారులు ఇష్టాను జాతీయ రహదారి వెంట ఇసుక, కంక రను డంపింగ్ చేస్తుండడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నా రు. ఇసుకను లోడింగ్, అన్ లోడింగ్ చేసేందుకు జేసీబీ, ట్రాక్టర్లను వినియోగిస్తుండడంతో సాధారణ వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. జాతీయ రహదారి వెంట యథేచ్ఛగా ఇసుకదందా సాగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన పోలీస్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపో వడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇసుక వ్యాపారుల నుంచి సంబంధిత శాఖకు చెందిన కొం దరు అధికారులకు నెలనెలామామూళ్లు అందుతు న్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉం డగా కేయూ బైపాస్ రోడ్ వెంట ఇసుక డంపింగ్ తమవేనంటూ కొందరు వ్యాపారుల నుంచి నెల అద్దెను వసూలు చేస్తున్నట్లు సమాచా రం. ప్రతి నెలా ఒక్కోవ్యాపారి నుంచి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు అద్దె చెల్లిస్తున్నామని ఇసుక వ్యాపారులు చెబుతున్నారు. ఈ విషయంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ చేపడితే మరిన్ని నిజాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని కొందరు స్థానికులు వాపోతున్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై సమ్మె సైరన్

నవతెలంగాణ-వరంగల్



అంగన్వాడీఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీ లతో వరంగల్ జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవకి సమస్యలతో కూడుకున్న వినతి ఎత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.నిర్మలాదేవి, టీ.రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగ న్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల 2023 సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సమ్మెలో పాల్గొనబోతున్నారు వరంగల్ జిల్లాలో కూడా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయకుంటే రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ జిల్లాలో సమ్మెను విజయవంతం చేస్తామన్నారు ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లామన్నారు అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంవహిస్తూజాప్యం చే స్తుందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులను గు ర్తించ డంలో వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కానీ సీఎం కేసీఆర్ అంగన్వాడీ కార్మికులను టీచర్స్‌గా పేరు మార్చారు కానీ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఇతర సౌకర్యాలు ఏమాత్రం ఈ ప్రభుత్వ ఇవ్వడం లేదన్నారు. అందుకోసమే అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.1లక్ష, హెల్పర్లు, మినీ టీచర్లకు రూ.50 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది రిటైర్మెంట్ బెనిఫిట్ అతి తక్కువగా ప్రకటించడం అన్యాయమని మమ్మల్ని ఉద్యోగులుగా గుర్తించడంలేదని వారు ఆవేదన చెందారు ఉద్యోగులందరూ తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్న క్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అంగన్వాడి ఉద్యోగుల గౌరవ అధ్య క్షురాలు బి.రుక్మిణి కోశాధికారి వీ లక్ష్మి ఎల్ .వనిత తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీలకే టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ లో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ నాయకులకే టికెట్ కేటాయించాలని హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని యాదవనగర్‌లో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత చరిత్ర లో ఎన్నడు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పశ్చిమ నియోజకవర్గంలో బీసీ లకు టికెట్ ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ నుండి పశ్చిమలో టికెట్ ఇస్తే వంద శాతం జెండా ఎగురవేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్నీ రాష్ట్ర నాయకులు, హై కామండ్ గుర్తించాలని అన్నారు. గత నాలుగుసార్లు బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గెలవడానికి కారణం బీసీ బిడ్డగా గెలుపుని విజయవంతం చేసుకుంటున్నారన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ నుండి ఒకసారి ఛాన్స్ బీసీ బిడ్డ కు టికెట్ ఇవ్వాలని కోరారు. రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,డీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు పార్లమెంట్ లో రెండు బీసీ లకు టికెట్ ఇవ్వాలని నినాదం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నాదని తెలిపారు.

అదే ఆలోచన తో పశ్చిమ లో బీసీ బిడ్డకు టికెట్ ఇస్తే విద్యావంతులు, బీసీసంఘాలు, మేధావులు పశ్చిమ నుండి కాంగ్రెస్‌పార్టీలో ఉన్నారని అలాగే దళితసంఘాలు, మైనారిటీ సోదరులు అంత కూడా కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే మేము అందరం కూడా బీసీ బిడ్డకు టికెట్ ఇస్తే మద్దత్తు గా ఉంటామని కావున కాంగ్రెస్ పార్టీ దీనిని గుర్తించాలని అన్నారు.బీసీ బిడ్డకు టికెట్ ఇవ్వాలని ఇది ఒకమాకు లక్ష్యమని హై కామండ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు ఆలోచించి పశ్చిమలో బీసీ లకే టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, వరంగల్ పశ్చిమ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొడిపాక గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్, ఓబీసీ స్టేట్ కో-ఆర్డినేటర్ సందు పట్ల ధన్ రాజ్,08 వ డివిజన్ మాజీ అధ్యక్షుడు సీత శ్యాం సుందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజిక్స్ లెక్చరర్ గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు ఫిజిక్స్ సబ్జెక్టు లో అతిథి అధ్యాపక నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి శుక్రవారం తెలిపారు భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) సబ్జెక్టులో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుడి ఎంపిక ఈనెల 4న సోమవారం మధ్యాహ్నం 1గంటకు కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు పీజీ సబ్జెక్టులో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులతో పాటు నెట్/ స్లేట్ / పీహెచ్‌డీ అర్హత కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును అన్నారు పిహెచ్డి వారు లభించనప్పుడు మాత్రమే పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మార్కుల శాతం పరిగణలోనికి తీసుకుని అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడునునన్నారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు బయోడేటా తో పాటు, అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో 4న 12 గంటల్లోపు కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

దాస్యం ప్రచారానికి సిద్ధమైన ప్రచార రథం



నవతెలంగాణ-హన్మకొండ

మరో మూడు నెలల్లో జరగనున్న ఎన్నికలకు ఉమ్మడి జిల్లాలో మొదటగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి బి ఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం తన ప్రచారాన్ని మొదలు పెట్టాడు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారం చేయడానికి ఆయన ప్రచార రథం సిద్ధమైంది. అందులో భాగంగానే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ గారితో కలిసి శుక్రవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తన ప్రచార రథానికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే మనందరం కలిసికట్టుగా పనిచేసి సీ.ఎం. కేసీఆర్ గారిని 3వ సారి గెలిపించుకుందాం అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 5వసారి కూడా విజయం మనదే అని అన్నారు 4 సార్లు ఇక్కడ ప్రత్యర్థులను ఓడించాం, 5 వ సారి కూడా ప్రత్యర్థులకు ఓటమి తప్పదు అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధి మరియు సంక్షేమ పథకాలే మన గెలుపు వైపు అడుగులు పడేలా చేస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ కన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా డీఈఓని కలిసి ఆయన వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కొనసాగిస్తున్న పాఠశాలలపై ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని వారి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో ఇటీవల వివోఏ లకు వేతనాలను నెలకి 8, రూపాయలకు పెంచినందులకు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జాకీర్ అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్నివర్గాల వారికి తగిన సమయం వచ్చినప్పుడు సమన్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, ఏపిఎం ఝాన్సీ, డిపిఎం దాస్ ,సీసీలు ,వివో ఏలు పాల్గొన్నారు.



పెన్షన్ బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు

నూతన పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలి : టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లింగారావు







నవతెలంగాణ-ఐనవోలు

శుక్రవారం పెన్షన్ విద్రోహదినంగా పరిగణిస్తూ హైదరాబాదులో జరుగుతున్న మహాధర్నాకు మద్దతుగా శుక్రవారం భోజన విరామ సమయంలో ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెంలో ఉపాధ్యాయులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ అమలు చేస్తున్నందుకు శుక్రవారంను ఉద్యోగ ఉపాధ్యాయులకు చీకటి దినంగా పెన్షన్ విద్రోవదినంగా పరిగణిస్తూ యూఎస్పీసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహాధర్నాకు మద్దతుగా పాఠశాలలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ను అనుసరించి 2003 డీఎస్సీవారికి పాత పెన్షన్ వర్తింప చేయాలని, పదోన్న తులు, బదిలీలను సక్రమంగా అమలు చేయాలని,అన్ని ఖాళీలను భర్తీ చేయాలని, పీ ఆర్ సి కమిటీ వేసి ఐఆర్ ను వెంటనే ప్రకటించి అమలు చేయాలని,13 జిల్లా ల భార్య భర్తల బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, బరిగెల రాధిక, ఆకులపల్లి రవి పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నడికుడ : పిఆర్‌టియు నడికూడ మండలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ ఆదేశానుసారంగా శుక్రవారం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లే కార్డ్ లు పట్టుకొని తమ నిరసన తెలిపారు. అనంతరంతహసీల్దార్‌కి మెమోరాండం సమర్పించారు. అనంతరం మండల శాఖ ప్రధాన కార్యదర్శి అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలిగిస్తున్నందున, ఇట్టి విధానాన్ని రద్దు పరుస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నడికుడ మండల శాఖ పక్షాన ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి అచ్చ సుదర్శన్, మండలశాఖ అసోసియేట్ అధ్యక్షులు మామునూరు రాజన్న, ఉపాధ్యాయులునాగుల జగదీష్, మాడూనూరి కోటేశ్వర్, పోలంపల్లి విజేందర్, రుపావత్ ఝాన్సీ, కొర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో పెన్షన్ విద్రోహ దినం

వేలేరు : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ సిపిఎస్ రద్దు - ఓపిఎస్ ముద్దు అంటూ నినదిస్తూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లా బ్యాడ్జీలు దరించి బోజన విరామసమయంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పిఆర్టీయూ మండల అద్యక్షులు వి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరి పెన్షన్ విదానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జెడ్పిహెచెస్ వేలేరు హెచ్ ఎం నాగకుమారి, ఉపాధ్యాయులు వి శ్రీనివాస్ వీరయ్య, స్వరూపరాణి, రాదిక, లీలారాణి, విజయ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహాధర్నాకు తరలి వెళ్లిన టీఎస్ యుటిఎఫ్

హనుమకొండ : పీఆర్‌సీ కమిటీ వేయాలని మధ్యంతర భతి ఇవ్వాలని ,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ,పెండింగ్ బిల్లులు, డిఎలు చెల్లించాలని తది తర డిమాండ్ల పరిష్కారం కోసం శుక్రవారం హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) మహాధర్నాకు హనుమ కొండ, వరంగల్ జిల్లాల నుంచి టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివెళ్లారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం కోసం మహాధర్నాకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మహాధర్నాకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సదాశివరెడ్డి ,తాటికాయల కుమార్ ,పెండెం రాజు, బద్దం వెంకటరెడ్డి, కోశాధికారి సుజన్ ప్రసాదరావు, రెండు జిల్లాల కార్యదర్శి కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, జీ.కరుణాకర్ మెరుగు ప్రసన్న,రమేష్ కుమార్, బి వెంకటేశ్వరరావు, బి.బిక్షపతి, సమ్మయ్య తావు ఎంఎ.రావుఫ్, సుదర్శన్ మల్లేశం ,మండల బాధ్యులు ఉపాధ్యాయులు వెళ్లారు.

మున్సిపల్ కార్మికులతో కలిసి కరపత్ర ప్రచారం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు 19 వేలు కనీస వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, ఇతర డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 11న గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ముందు సెప్టెంబర్ 30న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎంఆర్‌పీఎస్, సీఐటీయూ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. వడ్డేపల్లి బాలయ్య హోటల్ వద్ద, తిరుమల బార్ జంక్షన్లో, పబ్లిక్ గార్డెన్ మలేరియా డిపార్ట్మెంట్ కార్మికు లతో, ఎల్ఐసి ఆఫీసు వద్ద మున్సిపల్ కార్మికుల తో కలిసి హాజరు పాయింట్ల వద్ద కరపత్ర ప్రచారం చేసి, కార్మికులందరూ సెప్టెంబర్ 11న తరలిరావాలని డిమాం డ్ చేస్తూ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు టీ ఉప్పల య్య, మున్సిపల్ జేఏసీ నాయకులు వేల్పుల ధర్మరాజు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ పక్వాడ్ ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వచ్ పక్వాడ్ పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం విద్యార్థుల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేపించి, స్వచ్ఛ పక్వాడ్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. పక్షం రోజులు నిర్వహించే కార్యక్రమాలను గురించి విద్యార్థులకు రోజువారి కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. ఈ ప్రతిజ్ఞలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు నిగ్గుల శ్రీదేవి, పోలంపల్లి విజేందర్, బాబురావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం విద్యాశాఖలో భాగమైన తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలి అని సమగ్రశిక్ష ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు దరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న బోజన విరామ సమయంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ రాష్ట్ర బాద్యులు మొగిలిచెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 15ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ఉన్నత విద్యార్హతలు కలిగి రాష్ట్ర, జిల్లా, మండల, పాఠశాలస్థాయిలలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు మినిమమ్ టైం స్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాలకు తరలిన ఎంపీపీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి జరుగుతున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాలకు శుక్రవారం జనగామ జిల్లా ఎంపిపి ఫోరం అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు అధికారులు తరలివెళ్లారు.



నేడు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సెప్టెంబర్ 2న అక్కడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంటు అబ్జర్వర్ రవీంద్ర ఉత్తమ్ రావు దాల్వి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున నియోజకవర్గంలోని ఎంపీపీలు, పిఎసిఎస్ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

బీజేపీ కనుసన్నల్లోనే బీఆర్ఎస్

వీటి ఓటమియే సీపీఐ(ఎం) లక్ష్యం - సీపీఐ(ఎం) జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-జనగామ

బీజేపీ కనుసన్నాల్లోనే బీఆర్ఎస్ వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ జనగామ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి చాడ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికార దాహం కొరకు బీజేపీ చేస్తున్న కుటిలయత్నాలకు తట్టుకోలేక బీజేపీకి లొంగిపోయి వారి కనుసన్నల్లో బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు.టిఆర్ఎస్, బీజేపీని ఈ రాబోయే ఎన్నికల్లో ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం అన్నారు.ఆ దిశగా సీపీఐ (ఎం) శ్రేణులు పని చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్న వర్గాల కోసం పనిచేసే లక్ష్యంతో తమ ఎజెండాను అమలు పరచడం కోసం ప్రజలపై కఠిన నిర్ణయాలు తీసుకోంటున్నారని అన్నారు. ఇది బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పని చేస్తానని ప్రజలను నమ్మకం కలిగించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర రావు అనేక విధాలుగా మాట్లాడుతున్నారన్నారు. తమ కుటుంబాన్ని రక్షించుకోవడం కొరకు ఈడి మోడీల దాడులు తగ్గడం కొరకు బీజేపీతో మమేకమై అనుకూలమైన పద్దతిలో బీఆర్ఎస్ వ్యవహరిస్తుందన్నారు. మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టులను దూరం చేయడం ఆ పార్టీకి పట్టిన భావ దారిద్ర్యానికి నిదర్శన మన్నారు. ప్రతి సిపిఐ పార్టీ కార్యకర్త, ప్రజాస్వామ్య వ్యక్తులు, భావ సారూప్యత గల వారితో చర్చించి బిజెపి బీఆర్ఎస్‌ను ఓడించడానికి కంకణ బద్ధులు కావాలని చాడా వెంకట రెడ్డి పిలుపు నిచ్చారు.



ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంలు కలిసి పోటీ చేస్తాయి.. సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు

ఈ సమావేశంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంతో కలిసి కలిసొచ్చే వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని స్వతంత్రంగా పోటీ చేస్తుందన్నారు. ఈ ఎన్నికలు చాలా కీలకమని మతోన్మాద బీజేపీతో బీఆర్ఎస్ జత కట్టడం వలన ప్రమాదం మరింత ముంచుకొచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రతి సీపీఐ పార్టీ కార్యకర్త రాజకీయ లక్ష్య నెరవేరడం కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీని ఓడించే దశగా పని చేయాలని పిలుపు నిచ్చారు. ఓటింగ్ బలమున్న ప్రతి చోట ఈ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీ చేస్తుందని, అందుకు కార్యకర్తలు సన్నద్ధమై ఉండాలని వివరించారు.పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ శాసనసభ్యులు రాజా రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో కూడా అవసరమైతే పార్టీని రక్షించుకోవడం కోసం ఏదో ఒక ఎమ్మెల్యే సీటుకు పోటీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు జువారి రమేష్, సొప్పరి సోమయ్య, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, గుంటి కుమారస్వామి, తోట రమేష్, బంటు పాండు, చామకూర యాకుబ్, వెంకటేశ్వర్లు, భూమల్లో ఐలయ్య దయ నగేష్, బుచ్చయ్య, యాదగిరి గుగులోతుసకి, దేవర పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గులాబీ జెండాకే పట్టం కట్టాలి

సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ ఫలాలు సాధ్యం

మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

నవతెలంగాణ-రఘునాథపల్లి



రాష్ట్రంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎడ్ల బాలమ్మ మృతి చెందడంతో మతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గోవర్ధనగిరి గ్రామంలో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ పోకల శివ కుమార్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, పార్టీ మండల నేతలు చెంచు రమేష్ రెడ్డి, వడ్లకొండ శివకుమార్ గౌడ్, శ్రావణ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష 25 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-నర్మెట్ట



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వ పనిచేస్తుంది అని ఎంపీపీ తేజవాత్ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలోని మండల పరిషత్ కార్యాలయం అవరణలో మల్కాపేట గ్రామానికి చెందిన బానోత్ శంకర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక లక్ష ఇరువై ఐదు వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు. ఈ సంద్భంగా శంకర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక గ్రామ నాయకులు ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి ఎల్ఓసి అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్, బీఅర్ఎస్ మండల అధ్యక్షులు చింతకింది సురేష్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు రామిని శివరాజు, పార్టీ మండల కో-ఆర్డినేటర్ నీరటి సుధాకర్, మల్కాపేట సర్పంచ్ బానోత్ రజిత రవి, డైరెక్టర్ గడ్డం పర్శరాములు, బీఅర్ఎస్‌వి మండల అధ్యక్షులు ఎల్లబోయిన నరేష్, సీనియర్ నాయకులు బెడదం సుధాకర్, షేనిగరం నరేష్, గుగులోతు కృష్ణ, కొర్ర రాజ్ కుమార్, బానోత్ సుమన్, అశోక్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్



పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టిఎస్ పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాల మేరకు భోజన విరామ సమయంలో టీఎస్ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో శక్రవారం తహసీల్దార్ ఏ.ఆంజనేయలుకు సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు కే.సీతారామయ్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కల్గిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.సురేష్ రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు చాడ గణేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్, దయసాగర్, సీనియర్ సభ్యులు శ్రవణ్ కుమార్, రామారావు, మాధవరావు తదితరలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన నాగేందర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



హన్మకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా జిల్లా నేత బొల్లంపల్లి నాగేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసారు. వారితో పాటుగా సీనియర్ నాయకులు బోయిని రాజు, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి ఇట్టబోయిన శ్రీనివాస్ మరణించగా, శుక్రవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు బోయిని ఎల్లయ్య, బర్మ రాజయ్య, లావణ్య, మల్లేష్, బిక్షపతి, కూషయ్య, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

బుగులోని దర్శించుకున్న రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని ఆలయాన్ని భారత రాష్ట్ర సమితి నియోజక వర్గ కో-ఆర్డినేటర్, చిల్పూర్ మండల ఇంచార్జ్ పోలేపల్లి రంజిత్ రెడ్డి -మాధవి దంపతులు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పింగిళి రాజశేఖర్ రెడ్డి-చరణ్య, పోలేపల్లి సంధ్య, మాదిరెడ్డి ప్రవళిక పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు పని చేయక పోవడంతో...

వేయి మంది బలం నీరుగారిపోతుంది





నవతెలంగాణ-బచ్చన్నపేట

ఒక సీసీ కెమెరా వేల కన్నులతో సమానమని నానుడి తెలిసిందే. మండల కేంద్రంలో నేరాలు అదుపు చేయడం కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయకుండా పోవడంతో ఒక పోలీసు వేయి మంది బలం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దీంతో ఏదైనా ప్రమాదాలు, నేరాలు జరిగినా ఉపయోగం లేకుండా పోతుంది. ఫలితంగా కెమెరాలు అలంకార ప్రాయంగా మారాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలో అనేక చోట్ల కెమెరాలు పాడైపోవడం, పని చేయకుండా ఉండడం పట్ల అధికారులు ఇప్పటికీ దృష్టి సారించకపోవడం బాధాకరంగా చెప్పవచ్చు. నిజానికి నేరాలను అరికట్టడానికి పోలీసు వ్యవస్థకు ఇవి ఎంతో దోహదం చేస్తాయి. అందువల్ల అధికారులు వెంటనే సీసీ కెమెరాలపై దృష్టి సారించి వాటిని పనిచేసే అమర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఏదైనా నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందుగా అప్రమత్తమై పని చేయకుండా ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని పని చేసేలా చేస్తే ప్రజలకు, పోలీసు వ్యవస్థకు మేలు చేకూరే అవకాశం ఉంది.

ఉపాధ్యాయ సంఘాల నిరసన గళం

పెన్షన్ విద్రోహ దినంగా సెప్టెంబర్ ఒకటి - టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్


నవతెలంగాణ-జనగామ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు నిరసన గలం తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతి శిక్షణ కేంద్రాల వద్ద భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు అన్ని జిల్లా కేంద్రాలలో ఉన్నతి శిక్షణ కేంద్రాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జనగామ జిల్లాలో ఏకశిలా బీఇడీ కాలేజీ, అరబిందో బీఇడీ కాలేజీ వద్ద జరుగుతున్న ఉన్నతి శిక్షణ కేంద్రాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టామన్నారు. ప్రధాన సమస్యలైనా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పీఆర్సి కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్‌ను విడుదల చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర కేంద్రంలో యూఎస్పిసి ఆదరణ అనేక నిరసన ప్రదర్శనలు చేపడుతున్న ప్రభుత్వంలో చలనం లేకుండా పోయింది అన్నారు. ఇదే విధంగా వ్యవహరిస్తే యుఎస్‌పిసి ఆధ్వర్యంలో నిరసన ఉద్యమ కార్యరూపాన్ని రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూఎస్పిసి భాగస్వామి సంఘాల నాయకులు తోట వెంకట్, బత్తిని చొక్కాయ, చింతా రమేష్, బాలనే నాగభూషణం, ఆఫీసర్ అప్సర్, జి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రగతి యూత్ అధ్యక్షులుగా నీరటి సాంబరాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో శుక్రవారం ప్రజా ప్రగతి యూత్ సభ్యులు నీరటి సాంబరాజును ప్రజా ప్రగతి యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఏడాకుల రాజు, కార్యదర్శిగా పిట్టల రవి, ప్రధాన కార్యదర్శి సుమన్, కోశాధికారిగా ఇంతల రాజు, ప్రచార కార్యదర్శి ఎండి అన్వర్ పాషా, క్రీడారంగం ఇన్చార్జిగా పొన్నాల సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులు సాంబరాజు మాట్లాడుతూ యూత్ సభ్యులందరూ సామాజిక సేవలో పాటుపడాలని తెలిపారు. యువత చెడదారి పట్టకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన జెడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నేత జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

మహా ధర్నాకు అధిక సంఖ్యలో తరలిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-జనగామ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ఉపాధ్యాయ విధానాలకు వ్యతిరేకంగా యుఎస్‌పిసి పిలుపు మేరకు శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన మహాధర్నాకు జనగామ నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, ఆకుల శ్రీనివాస్ రావులు మాట్లాడుతూ మహాధర్నా సందర్భంగా జనగామ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి వచ్చారన్నారు. సిపిఎస్ విధానం విషయంలో ఎన్నికలకన్నా ముందే స్పష్టత ప్రకటించాలని డిమాండ్ చేశారు.నూతన పిఆర్‌సి నియామకం చేపట్టాలన్నారు.అప్పటివరకు ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.కేంద్రం అమలుచేయాలని చూస్తున్న ఎన్ఈపి 2020ని రద్దు చేయాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలనే డిమాండ్స్‌తో నిర్వహించిన ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుండి ఉపాధ్యాయులు తరలివచ్చి తమ నిరసనను తెలిపారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాకు జనగామ నుండి తరలి వెళ్లిన వారిలో యుఎస్‌పిసి నాయకులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శులు సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్, వెంకటేష్, ముషీర్ ఖాన్, కృష్ణమూర్తి, కనకయ్య నాగరాజం, బాబయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులతో పాటు 55 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం

నవతెలంగాణ-నర్మెట్ట



స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు, దేశాన్ని కాపాడుతా ప్రాణాలు కోల్పోయిన సైనికులకు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఢిల్లీలో నిర్మించే స్ఫూర్తి వనం కోసం భారత దేశంలో ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరించడం జరుగుతుంది బిజెపి నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ అన్నారు. శుక్రవారం నర్మెట్ట ఆజాదికా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా మనకు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు సందర్భంగా శివాలయం, వెంకటేశ్వర దేవాలయం గ్రామాల నుండి మట్టి సేకరించమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షులు మాజీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ పాతూరి కరుణాకర్ రెడ్డి,బుత్ అధ్యక్షులు పాతూరి నారాయణ, కొన్నే రాజు, రాజబోయిన జహంగీర్, కొమురవెల్లి ధరావత్ దేవేందర్ ,రవి బ్రహ్మచారి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ నమోదుకు ప్రత్యేక సెంటర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని గూడూరు గ్రామంలో (ఆయుష్మాన్ భారత్) ఆరోగ్యశ్రీ కార్డు కొరకు ఈ సంవత్సరం మార్చిలో ఈ కేవైసీ చేసుకొని వారు (సెప్టెంబర్ రెండవ తేదీ) శనివారం రోజున గూడూరు గ్రామపంచాయతీ వద్ద కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి) వారిచే ఈ కేవైసీ చేయబడునని నిర్వాహకులు ఎం.నాగయ్య తెలిపారు. ఈ అవకాశంను గ్రామంలోని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు.

విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023-24 విద్యా సంవత్సరానికి గాను మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకానికి అర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ ఆదాయం సంవత్సరానికి 5 లక్షల కంటే తక్కువగా ఉండి, గ్రాడ్యుయేషన్‌లో 60%, విద్యార్థుల వయసు 35 సంవత్సరాలు మించరాదని, వీసా ఉన్నవారు పీహెచ్డీ కోర్సులకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా తదితర దేశాలలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.

బోధకాలు బాధితులకు ఎంఎండీపీ కిట్స్ పంపిణీ




నవతెలంగాణ కేసముద్రం రూరల్
మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం పల్లెదవాఖానాలో వైద్యాధికారి డాక్టర్ శ్రీలత ఏర్పాటు చేసిన అనారోగ్య నిర్వాహణ, వైకల్యం నివారణ (ఎంఎండీపీ) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రావుల విజితరవిచందర్ రెడ్డి పాల్గొని పల్లె దావాఖాన పరిధిలో బోధకాలు బాధితులకు బకెట్లు, మగ్గులు, సబ్బులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బోధకాలు రాకుండానివారణ కార్యక్రమాలను వైద్యులు, సిబ్బంది ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని, తగిన జాగ్రత్తలు పాటించేటట్లు వైద్యులు, సిబ్బంది చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీలత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలోని తప్పులను సరి చేయాలి : తహసీల్దార్



నవతెలంగాణ-కొత్తగూడ
ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను సరిచేయాలని తహసిల్దార్ రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మరణించిన వ్యక్తుల జాబితా, రెండు ఓట్లు కలిగిన వ్యక్తులజాబితాను, వాటివివరాలను అందజేయాలన్నారు. రెండు, మూడు తేదీలలో పోలింగ్ స్టేషన్లో ఉండి 18 సంవత్సరాల పైబడిన వారి నుండి అప్లికేషన్లు తీసుకోవాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గిరిబాబు, ఎంపీఎస్ఓ రమేష్, జూనియర్ అసిస్టెంట్లు సాంబయ్య, పాపారావు, మండల పరిధిలోని బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-బయ్యారం
పెండింగ్ స్కాలర్షిప్ రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి మునగాల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు 5500 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా విద్యారంగం పట్ల విద్యార్థుల సంక్షేమం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో సవతి తల్లి ప్రేమను చూపెడుతున్నదని విమర్శించారు. తమ ఓట్ల రాజకీయాల కోసం ప్రజలకు ఎన్నికల తాయిలాలు ప్రకటించడం కోసం హుటాహుటిన లిక్కర్ షాపుల టెండర్లను ఆహ్వానించిన ప్రభుత్వం ఆ వచ్చిన ఆదాయాన్ని ఎన్నికల హామీలకు ఉపయోగిస్తున్నారని వాటిని విద్యార్థులకు బకాయిలుపడ్డ పెండింగ్ స్కాలర్షిప్లు రియంబర్స్‌మెంట్ విడుదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.పవన్, ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సేవ సొసైటీ ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం
మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో శ్రీ గట్టు ముసలమ్మ తల్లి రైతు ఉత్పత్తిదారుల సేవ సొసైటీను శుక్రవారం స్థానిక రైతు పుట్టగుంట సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సొసైటీని ఉద్దేశించి సొసైటీ సీఈఓ గుగులోత్ దేనీయ మాట్లాడుతూ రైతులకు ఈ సొసైటీలో సభ్యులుగా చేరితే అన్ని రకాలుగా రైతులకు ఉపాయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్స్ బీజ్జా కనకయ్య, సోలం శ్రీలత, తురస మల్లయ్య, భూక్యా సీత్యా, కేద్దాస్ లక్ష్మి, పాయం వీరాస్వామి, చింత నారాయణ, సర్పపాక ప్రసాద్, చందా వెంకన్న, బంగారు వీరన్న, రైతులు వాసిరెడ్డి సుధీర్, యార్లగడ్డ పట్టయ్య, తిరుమల రంగారెడ్డి, గుండ్ల దాసూ, కోళ్ల వెంకటేష్ రావు, నద్దునురి లింగయ్య, గంధ్రాతి సత్యనారాయణ రెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, బాబు, బండెలా కళింగరెడ్డి, రామగిరి బిక్షం, చాపల కష్టారెడ్డి, బస్వ వెంకన్న, సంకు సత్తిరెడ్డి, మేకల రాజు, నాయిని ఇంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఓటు వినియోగించుకోవాలి : తహసిల్దార్ వివేక్

నవతెలంగాణ-నరసింహులపేట
అత్యంత ప్రాధాన్యత గల ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకొని మెరుగైన సమాజం కోసం యువత కృషి చేయాలని స్థానిక తహసిల్దార్, వివేక్. శుక్రవారం పిలుపు నిచ్చారు. విద్యార్థులకు గ్రామ ప్రజలకు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని పోలింగ్ సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారానే ఒక మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని, యువత తమ సమీపంలోని ప్రజలందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిని చైతన్యవంతం చేసి పోలింగ్ శాతం పెరిగేలా చేయాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసిల్దార్ సంజీవ తదితరులు పాల్గొన్నారు

కబ్జాకు గురవుతున్న ఎస్సారెస్పీ 59 కెనాల్ కాలువ
తక్షణమే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్
తొర్రూర్ డివిజన్ కేంద్రానికి కతవేటు దూరంలో ఉన్న వెల్లి కట్టేశివారు బృందావన్ రెస్టారెంట్ నుండి శ్రీనివాస గార్డెన్ వెనుక వైపు పీఎస్ఆర్ స్కూల్ పక్క వైపు నుండి వస్తున్న 59 ఎస్సారెస్పీ కెనాల్ కాలువ కబ్జాకు గురై అక్రమణదారులు ఆక్రమించుకుంటున్నారు. కబ్జాకు గురైన భూమిని చుట్టూ ఫెన్సింగ్‌తో కంచె ఏర్పాటు చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ఆమ్‌ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్‌బాబు శుక్రవారం నీటిపారుదల కార్యాలయంలో అటెండర్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువలు రోజురోజుకీ కబ్జాకు గురవుతున్న ప్రభుత్వంగానీ, అధికారులు గానీ పట్టించుకోవడంలేదని అధికారుల పర్యవేక్షణ మాత్రం శూన్యంగా మారిందని అన్నారు. అక్రమణకు గురైన భూమిని కాల్వ చుట్టూ కంచె తిప్పిన వారిపై విచారణ జరిపి తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు అన్నారు. కబ్జా చేసే దిశగా ప్రయత్నిస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పంట కాలువలను రక్షించాలని వారు కోరారు.

ఆయిల్ ఫామ్ సాగులో అధిక లాభాలు
ఏఈఓ సుమన్



నవతెలంగాణ-ఇనుగుర్తి
రైతులుఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల అనేక లాభాలు పొందవచ్చని చిన్ననాగారం ఏఈఓ సుమన్ అన్నారు. శుక్రవారం రోజున చిన్ననాగారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ రైతులకు ఆయిల్ ఫామ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేయుటకు అనేక సబ్సిడీలు రైతులకు ఇస్తుందని, ఈ సదవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని ఎక్కువ మంది రైతులు మన గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, వార్డ్ మెంబర్ బైరు శ్రీనివాస్, భూక్య భద్రమ్మ, లచ్చు రైతులు గుండ్ల వెంకన్న, గాయపు సురేందర్ రెడ్డి, చీపిరి సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యా



నవతెలంగాణ-మరిపెడ
మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాద్ జిల్లా న్యూస్ రిపోర్టర్ బోడపట్ల వెంకన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. శుక్రవారం గుండెపుడి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఇటీవల కాలంలో బోడపట్ల వెంకన్న తండ్రి బోడపట్ల లాలయ్య అకస్మికంగా మృతి చెందారు. మృతునికి భార్య నలుగురు కుమారులు ఉన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పులుసు రజిత చిరంజీవి, వార్డు మెంబర్ బోడపట్ల రవి, కల్లు గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పులుసు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాపిరెడ్డి, వెంకట్ రెడ్డి, సోమగాని శ్రీనివాస్, కుటుంబ సభ్యులు బోడపట్ల వెంకన్న, బోడపట్ల రాందాస్, బోడపట్ల శ్రీను, బోడపట్ల ప్రసాద్ ఉన్నారు.

సీపీఎస్ రద్దుకై నల్ల బ్యాడ్జీలతో నిరసన













నవతెలంగాణ-బయ్యారం
సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ కోరుతూ శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ సీపీఎస్ఈయు మండల అధ్యక్షుడు భానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 51, 52, 53 ద్వారా సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగులను మోసగించిన ప్రభుత్వం, మరోసారి తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 23వ తేదీ 2014న నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతామని కేంద్రానికి తేల్చిచెప్పి మరో మోసాన్ని చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులందరూ దశల వారీ పోరాటాలతో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పలుమార్లు ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదని ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్న ఈ సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి రామారావు,టిటిఎఫ్‌టిఎస్ నాయకులు రాంజీ,ఉపాధ్యాయులు లింగరాజు,వెంకన్న,చంద్ర మోహన్, సుధాకర్, దస్తగిరి, లక్ష్మినారాయణ, సరోజ, ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, గీత, అరుణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : నూతన పెన్షన్ విధానం సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని టీఎస్ పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి పొనుక విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇరుప చంద్రయ్య అధ్యక్షతన నాయబ్ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు వాసం పాపయ్య, కన్నయ్య, సువర్ణపాక కృష్ణ, భారతి, సరస్వతి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు దండిగుడి సురేష్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీరగంటి మహేందర్‌కు అందజేశారు. సెప్టెంబర్ 1 విద్రోహ దినం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీ ధరించి, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోడూరు మధుసూదన్ రెడ్డి, నాయకులు శివ, రంజిత్, గంగిశెట్టి రమేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, అంజయ్య, వెంకన్న, రాజేష్ కుమార్, నరేందర్ రెడ్డి, పాకనాటి ప్రతాప్ రెడ్డి, గుర్రం శేఖర్, ధర్మారపు రమేష్, బొమ్మెర కృష్ణ పాల్గొన్నారు.

గార్ల : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాలని టిఎస్ సిపిఎస్ ఈయూ ప్రధాన కార్యదర్శి ఆడపాల ప్రసాద్ రావు కోరారు. ఉద్యోగుల పెన్షన్ విద్రోహ దినోత్సవ సందర్భంగా మధ్యాహ్న భోజన సమయంలో స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.జోగ్య నాయక్, వి.రవీందర్, జి.సోమన్న, సత్యనారాయణ, రాంబాబు, టి.నాగేశ్వరరావు,డాక్టర్ యూ. శ్రీనివాస్, సుజాత,విమల,సత్యనారాయణ, ముత్తయ్య పాల్గొన్నారు.

ఇనుగుర్తి : టీపీయూఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబరు ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలను తెలిపారు. అనంతరం టిపియూఎస్ ఇనుగుర్తి, కేసముద్రం మండల శాఖల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల్లో సీపీఎస్‌ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తహసీల్దారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనరసయ్యా చారి, కేసముద్రమ్ మరియు ఇనుగుర్తి మండలాల బాధ్యులు శ్రీనివాస్, రాజు, మధుబాబు, సామల రమేష్ ఉపాధ్యాయులు కోటి, రమేష్ తదిరులు పాల్గొన్నారు.

తొర్రూరు/గూడూరు : ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాక్టో చైర్మన్ కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జాక్టో జిల్లా చైర్మన్ కొరివి సుధాకరాచారి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రప్రకాష్, గుంటుక యాకయ్య, సుధాకర్, ప్రభాకర్ రావు,శకుంతల, యాకూబ్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుడికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-మరిపెడ
మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన 1997-98 ఎస్ఎస్‌సి జెడ్పీఎస్ఎస్ ఎల్లంపేట బ్యాచ్‌కి చెందిన బత్తేం శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతుండగా తన స్నేహితులు శుక్రవారం కలిసి తనకు బాసటగా మేమున్నామన్నారు. అధైర్య పడవద్దనీ, వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మెరుగైన ఆరోగ్యం కోసం వారి క్లాస్మేట్స్ నుంచి సేకరించిన 26 వేల రూపాయలను శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సహాయాన్ని అందించిన మీకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక గురుమూర్తి, భూక్య కృష్ణ, ఎర్రబెల్లి యాకయ్య, మాలోత్ భరత్, గుగులోతు హరి, నెలకుర్తి అశోక్, ఉర్సుగొండ మహేష్, మేక అశోక్ పాల్గొన్నారు. శ్రీనివాస్‌కు చేయూత నందించిన వారిలో వారి గురువులు మోహనరావు, వాసుదేవ రెడ్డి, జేవీవి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయా నంద్, వారి క్లాస్మేట్స్ గర్రెపల్లి కష్ణ కిషోర్, డి.ఎస్ జ్యోతి, డి. మానస, ఏ.గీతాంజలి, జి. ఉప్పలయ్య, ఎండి యాస్మిన్, టి.సుప్రియ, ఏ.కిషన్, బి. గోపాల్, షహనాజ్, భాగ్యలక్ష్మి, శోభారాణి, కే.మధు, మల్సూర్, యుగేందర్, ఎస్. వీరన్న, ఏ.నరేష్, బి.సోమయ్య, బి.రఘు, ఆది యాకయ్య, బి.లక్ష్మి, బాలకిషన్, నాగులు, వి.సురేష్, బి.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు హాజరైన మండల టీపీటీఎఫ్ శ్రేణులు

నవతెలంగాణ-నరసింహులపేట
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నరసింహులపేట, దంతాలపల్లి మండలాల నుండి టిపిటీఎఫ్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి మండలం నుండి బొమ్మ శ్రీనివాస్, ఏ.మోహన్,ఏ.శ్రీనివాస్, వేణుగోపాల్, ఎల్.వెంకన్న, సాయికృష్ణ,రుద్రమరాజు హాఫిజర్,రవీంద్రచారి,పొన్నంమురళి పాల్గొన్నారు.

ఆల్ టైం రికార్డ్ సాధించిన తొర్రూరు డిపో

నవతెలంగాణ-తొర్రూరు
రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తొర్రూరు డిపో చరిత్రలోనే సరికొత్త రికార్డులను నమోదు చేసుకున్నట్లు డిపో మేనేజర్ పరిమళ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక డిపోలో ఏర్పాటు చేసన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 31 ఒక్క రోజే రూ.29441 లక్ష రాబడి సంస్థకు వచ్చిందని చెప్పారు. ఆర్టీసీ చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో డ్రైవర్లకు, కండక్టర్లకు, సిబ్బందికి స్వీట్లు పంచారు. ఈ రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో లక్షల మంది టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని, ఒక్క రోజులో ఇంత పెద్ద ఎత్తున ప్రయాణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం అని ఆమె పేర్కొన్నారు.


స్వాతంత్ర్య సమర యోధుల ఆశయ సాధనకు కృషి చేయాలి : పెదగాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు
ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆజాదీ కా అమ్రత్ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తొర్రూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమం స్థానిక పాటిమీద హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభం చేసి పవిత్ర మట్టి సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రతీ గ్రామం, పట్టణంలో పవిత్ర స్థలం నుంచి గానీ, అమరవీరుల ఇంటి నుంచి గానీ మట్టి సేకరించి డిల్లీలో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధుల స్మారకంగా నిర్మిస్తున్న అమ్రత వనంలో భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, ఎస్సీ మోర్చా మహాబాద్ పార్లమెంట్ ఇంచార్జి అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, బొమ్మనబోయిన కుమార్, రాయపురం రాజుకుమార్, సిహెచ్.విజయ్ కుమార్, గంధం రాజు, నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, క్రాంతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల రైల్వేస్టేషన్‌లో సమస్యలు పరిష్కారించాలని వినతి

నవతెలంగాణ-గార్ల
గార్ల రైల్వే స్టేషన్‌లో ప్రధాన ఉన్న సమస్యలను పరిష్కరించాలని గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ గౌరవ అధ్యక్షులు ఆర్ విమల్ కుమార్ జైన్, కార్యదర్శి జి. సక్రులు కోరారు. గార్ల రైల్వే స్టేషనులో ఉన్న సమస్యలు పరిష్కరించి, ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రయాణికుల కమిటీ అధ్వర్యంలో డోర్నకల్ రైల్వే స్టేషను ఆకస్మిక తనిఖీకి వచ్చిన దక్షిణ మధ్య సికింద్రాబాద్ రైల్వే డిఆర్ యం భరతేష్ కుమార్ జైన్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు.వినతి పత్రం అందజేసిన వారిలో కమిటీ సభ్యులు కె.ఈశ్వర్ లింగం, జె.సత్యనారాయణ, వజ్రం,జి.మురళి తారక్, వై.రాజశేఖర్, జి.శ్రీను, చాంద్‌మల్, మహావీర్ జైన్, శ్రీను తదితరులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి
భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు
కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరులోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో ఎండి షరీఫ్ అధ్యక్షతన జరిగిన తోరూర్ ఏరియా కమిటీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మంచి రోజులు వచ్చాయనే పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి, త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను లేబర్ కోడ్స్‌గా మార్చినారని ఆరోపించారు. యూనియన్ పెట్టుకోవడం, వేతనాలు పెంచమనటం, సమ్మె చేయటం నేరాలుగా చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అసంఘటిత రంగాల కార్మికులు తమ రక్తాన్ని చేమటగా మార్చుకొని దేశాభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాంటి కార్మిక వర్గానికి సమగ్ర ఉపాధి, పని భద్రత హామీ చట్టం ఎందుకు చేయరని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మోడీ అడుగుజాడలో నడుస్తూ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాలను వెటి చాకిరి బానిసలుగా చేస్తున్నారని చెప్పి 9 ఏళ్లలో ఏమి చేశారని ప్రశ్నించారు. అసంఘటిత రంగాలకు సంబంధించి ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాల హామీ, ఇస్తున్న సంక్షేమ పథకాల మొత్తాలను పెంచటం తదితర సమస్యలను గాలికి వదిలారన్నారు. అనంతరం సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ దేశ జనాభాలో సగం గా ఉన్న కార్మిక వర్గం విప్లవ చైతన్యం పెంపొందించుకొని దోపిడి పాలకవర్గాలపై తిరగబడాలని పిలుపు నిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘాం జిల్లా అధ్యక్షులు ఈరుగు అనిల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనారని అన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక...
అనంతరం 15 మందితో నూతన కమిటీని ఐఎఫ్టియు జిల్లా నాయకులు ప్రకటించగా జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్షుడిగా పొదిల అరుణ్, ఉపాధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శి బానోతు బాలు, కోశాధికారి సెగ్గం వెంకన్న లతోపాటు కార్యవర్గ సభ్యులుగా గుండాల సోమ నరసయ్య, బీసు యాకయ్య, యాకయ్య, ఎర్రగొండ కొమరయ్య, బి.బాలు ఎన్నికైనారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని కార్మిక వర్గాన్ని పిలుపునిస్తూ పలు తీర్మానాలను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం

నవతెలంగాణ-మహబూబాబాద్
పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ధరల పెరుగుదల పై సీపీఐ(ఎం) దశల వారీ పోరాటాలకు సిద్ధమవుతుందని జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ సీపీఐ (ఎం) కార్యాలయంలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ నాలుగున గ్రామస్థాయిలో శాఖల స్థాయిలో నిరసన ప్రదర్శనలు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 5న మండల కేంద్రాలలో ధరల పెరుగుదలపై పాలకుల విధానంగా నిరసన ప్రదర్శనలు ఉంటాయని, పది నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ జయంతి సభలు నిర్వహిస్తామని, 17న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని పోరాటాన్ని ప్రజలకు వివరిస్తామని శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పోరాటాల ఫలితంగానే అంగన్వాడీల వయోపరిమితి, వివోల వేతనాల పెంపు, వీఆర్ఏల వేతనాల పెంపు, ఆర్టీసీ ఉద్యోగుల విలీనాలు, టీచర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభమయ్యాయన్నారు. అలాగే పేదలకుండా దక్కాల్సిన డబుల్ గృహాలు, ఇంటి నెంబర్లు, ఇళ్ల స్థలాల పంపిణీ, కౌలు రైతులకు రైతుబంధు, భూ పంపిణీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుపై సీపీఐ(ఎం) దశల వారీ పోరాటాల నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సువర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, కందునూరు శ్రీను, ఆంగోతి వెంకన్న, శాఖ కార్యదర్శి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడిలో చోరికి పాల్పడిన దొంగ అరెస్టు

నవతెలంగాణ-కురవి
మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయంలో చోరీ జరిగిన నాలుగు రోజుల వ్యవధిలోనే కేసును చేదించి నిందితున్ని పోలీసులు పట్టుకున్నారు. కురవి గంగమ్మ ఆలయంతో పాటు, మండలంలోని రామాలయం, హనుమాన్ దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేశారు. కురవి ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన మామిడి గోపి జల్సాలకు అలవాటు పడి దేవాలయాలను టార్గెట్ చేసుకొని దొంగ దొంగతనాలకు పాల్పడుతున్నాడు.గత ఆగస్టు 28వ తేదీన కురవి పెద్ద చెరువు సమీపంలోని శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో చోరికి పాల్పడ్డాడు. జూన్ 16న కురవి మండలంలోని తాట్యాతండా హనుమంతుని ఆలయంలో, కురవి శ్రీ రామాలయంలో వరుస దొంగతనాలు పాల్పడినట్లు ఎస్సైతెలిపారు. దొంగిలించిన సొత్తును రికవరీ చేశారు. నిందితుడు గోపి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రాజీ మార్గమే రాజ మార్గము : సీఐ బాబురావు



నవతెలంగాణ-బయ్యారం
ఈ నెల 9 వ తారీఖున జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మీ ఇష్టం పూర్వకంగా రాజీపడే కేసులలో రాజీపడేటట్లు సద్వినియోగం చేసుకోవాలని సీఐ బాబురావు తెలిపారు. ఇరు వర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఇరువర్గాల ఆలోచించుకొని వారి ఇష్ట పూర్వకంగా చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబకి చెందిన వారు ఒకే గ్రామంలో, పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని సీఐ బాబురావు సూచించారు.


వల్మిడి ఆలయ ప్రారంభోత్సవానికి తరలి రావాలి

నవతెలంగాణ-పెద్దవంగర
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో తిరుగుతూ వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, సమ్మయ్య, కోనం రమేష్, నాయకులు వీరభద్రీ, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర
మండలంలోని రామచంద్రు తండాకు చెందిన జాటోత్ అరుణ్ (25) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ షాపులో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన అరుణ్ అనారోగ్య కారణంతో ఆగష్టు 22న పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అతన్ని తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మతుడి తండ్రి జాటోత్ బోజ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

అంగట్లో దొంగల ముఠా



నవతెలంగాణ-కొత్తగూడ
మండల కేంద్రంలోని నానో ఫ్యాషన్స్ బట్టల షాపులో చోరీ జరిగింది. నానో ఫ్యాషన్స్ బట్టల దుకాణంలో దొంగలు పడ్డారని పోలీసులకు సమాచారం అందిన వెంటనే కొత్తగూడ మండల కేంద్రంలోని సీసీ కెమెరాల సహాయంతో దొంగలను పట్టు కున్నామని ఎస్ఐ నగేష్ తెలిపారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినా నిఘా నేత్రాల నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. దొంగతనానికి యత్నించిన మహిళా దొంగలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలని, తమతమ షాపుల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-కొత్తగూడ
ప్రజా పంపిణీకి ఉపయోగించే రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై నగేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పోగులపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా చిన్న ప్యాసింజర్ ఆటోలో గుర్తు తెలియని వ్యక్తి నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా రేషన్ బియ్యంతో ఉన్న ఆటోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై నగేష్ తెలిపారు. తమను చూసి ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా ఎం మహేష్



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్, పలిమెల మండలాల ఇన్‌చార్జి వ్యవసాయ శాఖ అధికారిగా ఎం మహేష్ నియామకమయ్యారు. శుక్రవారం మహాదేవపూర్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి సమాచారం కావాలన్నా తనను సంప్రదించొచ్చని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా తైలం అశోక్



నవతెలంగాణ - ములుగు

ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు తైలం అశోక్‌ను కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమించి నియామక పత్రంను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని ఆనంద్, జిల్లా ప్రచార కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బొడిగ బిక్షపతి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, జిల్లా అధికార ప్రతినిధి ఎండీ అహ్మద్ పాషా, పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి గుంటోజు శంకరయ్య, పార్టీ మండల కార్యదర్శి కప్పంపెల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బుర్రకాయల గూడెం సమీపంలోని గణప సముద్రం చెరువులో రూ.23లక్షలతో 1420000 చేప పిల్లలను, రూ.17లక్షలతో 7,07,000రొయ్య పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల అకాల వర్షాలతో జిల్లా వ్యాప్తంగా చాలా చెరువులు దెబ్బతిన్నాయని, జిల్లాలోని ప్రధాన చెరువుల్లో పెంచుతున్న చేప పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంఘాలకు సూచించారు. రొయ్యలు, చేపలతో మత్స్యకారులు జీవనోపాధి పొందాలన్నారు. వర్షాల వల్ల తెగిపోయిన కుంటలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు.





న్యూట్రిషన్ ఫుడ్‌తో ఆరోగ్యాలు కాపాడుకోవాలి

హెర్బల్ న్యూట్రిషన్ ఫుడ్‌తో ఆరోగ్యాలు కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ వద్ద దూలం శ్రీదేవి కుమారస్వామి, చెన్నూర్ శంకర్ ఆధ్వర్యంలో ఎంఆర్ శ్రీలక్ష్మి హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ క్లబ్‌ను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఫిషరీస్ అధికారి అవినాష్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, కాలియా రజిత బాబు, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, మారగాని సరస్వతి శ్రీనివాస్, మంద అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, గణపురం మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు మునిగాల రమేష్, సర్పంచ్ చెరుకు కుమారస్వామి, సీనియర్ వెల్నెస్ కోచెస్ ఆకారపు శంకర్, జన్ను ఓదెలు తదితరులు ఉన్నారు.



గుణాత్మక విద్య బోధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మూడు రోజుల నుండి ఎస్సీఈఆర్టీ నిర్వహిస్తున్న ఉన్నతి గణిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈసందర్భంగా రామ్‌కుమార్ హాజరై మాట్లాడారు. శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్సు డైరెక్టర్ బి స్వామి మాట్లాడుతూ రెండో విడత గణిత ఉన్నతి శిక్షణ కార్యక్రమం ఈనెల 2,4,6 తేదీల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు, రేగొండ, టేకుమట్ల మొగుళ్ళపల్లి మండలాల ఉపాధ్యాయులు హాజరు కాగా రిసోర్స్ పర్సన్‌లుగా రాంబాబు, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మె

కలెక్టర్, డీడబ్ల్యూఓకు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కల్పించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధం అంగన్‌వాడీ యూనియన్స్ డిమాండ్ చేశాయి. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐసీడీఎస్ డీడబ్ల్యూఓ ప్రేమలతకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 18న మంత్రి సత్యవతి రాథోడ్ అన్ని అంగన్వాడీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, ఇచ్చిన హామీలకు భిన్నంగా రూ.లక్ష లోపు మాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని జీవో జారీ చేయడం సరికాదన్నారు. వేతనాల పెంపు ఇతర సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. సెప్టెంబర్ 10 నాటికి సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నుండి కె సరోజన, కె సమ్మక్క, ప్రేమకుమారి, వెంకట రమణ, రత్న కుమారి, సరిత,విజయలక్ష్మి, రామకష్ట, ఏఐటీయూసీ నుండి మీనా కుమారి, కష్ణ కుమారి, అరుణ కుమారి, దీప, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఏఐసీసీ అబ్జర్వర్

రవీందర్ ఉత్తమ్‌రావు బల్వీ

నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీతో బీఆర్ఎస్ చేతులు కలిపి లోపాయికారి ఒప్పందంతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నదని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ అధికారంలోకొస్తేనే దేశంలో, రాష్ట్రంలో అభివద్ధి సాధ్యమని ఏఐసీసీ అబ్జర్వర్ రవీందర్ ఉత్తమ్‌రావు బల్వీ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన భూపాలపల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బంద్రు శోభారాణి , వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎండీ రియాజ్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. మార్గ మధ్యలో ఉన్న



ప్రొఫెసర్ జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ ఉత్తమ్ రావు బల్వీ మాట్లాడారు. దేశంలో పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయిలోకి చేరిందని అన్నారు. మేకిన్ ఇండి యా, హర్ ఘర్ జల్ లాంటి మోదీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాని ఎద్దేవా చేశారు. తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక్క కేసీఆర్ కుటుం బానికే పరిమితమైందన్నారు. సీఎం హెూదాలో వచ్చి వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని దిశా నిర్దేశనం చేశారు. అనంతరం గండ్ర సత్యనా రాయణరావు మాట్లాడుతూ.. మూడు నెలల్లోనే ఒక్కో నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మోరంచపల్లి, వెంక టేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుశాపూర్, చైన్ పాక, రామకష్ణాపూర్(వి) తదితర గ్రామాలల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఆదుకోవడంలో విఫల మైందన్నారు. మోరంచపల్లితో పాటు ఆయా వరద గ్రామాలకు నష్టపరిహారం ప్రకటించి, భూపాలపల్లికి రావాలని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మండల కమిటీల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, భూపాలపల్లి టౌన్ లోని 30 వార్డుల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్‌లు, తదితరులు పాల్గొన్నారు.


ఓటరు నమోదుపై అవగాహన



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీరాజయ్య పాల్గొని ఫామ్-6 గురించి వివరించారు. 100శాతం ఓటర్లుగా నమోదు కావడానికి ఈనెల 19 వరకు ఎన్నికల కమిషన్ అనుమతించిందని అన్నారు. బీఎల్‌లోలు కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్, డాక్టర్ పి.రాజు, వి రమేష్, కె మున్నయ్య, వి పరశురాములు, టి రజిత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పట్టా అందజేత



నవతెలంగాణ -మహాముత్తారం

జీఓ-58 కు సంబంధించి అర్హులైన వారికి పట్టాలు అందజేశామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 11మంది లబ్దిదారులకు ప్రభుత్వం జారీ చేసిన పట్టా సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల సమ్మె @17వ రోజు

భిక్షాటనతో వినూత్న నిరసన

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం 17వ రోజు కొనసాగింది. ములుగు జిల్లా కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో వినూత్నంగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులలో యజమానులు వేసిన భిక్షం డబ్బులను సీఎం రిలీఫ్ ఫండ్‌కి మణీయార్డర్ చేశారు. సీపీఐ ములుగు మండల నాయకులు జేరిపోతుల పైడి బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, షోకాజ్ ననోటీసులు ఇచ్చి బెదిరింపులకు పాల్పడొద్దని అన్నారు. సెకండ్ ఏఎన్ఎంలు అభద్రతా భావానికి గురికాకుండా పోరాటాన్ని ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, అధ్యక్షులు బండి నరసయ్య, ముత్యాల రాజు, సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి సుజాత, ధనలక్ష్మి, సోమలక్ష్మి సులోచన ,పావని, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సీపీఎస్ విద్రోహ దినం


నవతెలంగాణ- ములుగు

సెప్టెంబర్ 1 సీపీఎస్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ భవన్ ఆవరణలో వివిధ శాఖల ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ కన్వీనర్ మడుగూరి నాగేశ్వర రావు, తెలంగాణఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ప్రధాన కార్యదర్శి పి ప్రశాంతరావు, సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అన్నవరం రవి కాంత్, టీఈఏ జిల్లా కోశాధికారి కలాలి మొగిలి, టీఎస్‌టీయూ జనరల్ సెక్రెటరీ, టిపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు టి సుభాష్, జిల్లా జనరల్ సెక్రటరీ కే సూరయ్య, బి గోపాల్, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సిరూప సతీష్, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమెన్ చైర్‌పర్సన్ పి సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ సుష్మ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ కీర్మాన్ వినాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి

భూపాలపల్లి టౌన్ : సీపీఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రేగురి సుభాకర్ రెడ్డి కోరారు. సెప్టెంబర్-1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై, విరామ సమయంలో నిరసన తెలిపారు. అనంతరం సుభాకర్ రెడ్డి అధ్యక్షతన తహసీల్దార్, జిల్లా పరిపాలన అధికారి కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సుభాకర్ రెడ్డి మాట్లాడారు. పెన్షన్ భిక్ష కాదు.. హక్కు అని, వారికి పెన్షన్ కల్పించే బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. వెంటనే పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మండల రవీందర్ రెడ్డి గారు, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి రాజ్‌కుమార్, హరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పులుమాటి రమేష్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులు బిళ్ళ విజయ, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి ,సీనియర్ సభ్యులు రమేష్, తదిదరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జిలతో నిరసన





వాజేడు : సీపీఎస్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం భోజన విరామ సమయంలో వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వాజీడు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ నాగారం పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సంబంధిత కరపత్రం ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతున్నాయని, ఉద్యోగాలేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఉపాధి హామీకి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమవుతున్నాయన్నారు దేశంలో బీజేపీ ప్రభుత్వం పేదలపై భారాలు వేస్తూ



ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదన్నారు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో నేడు కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది వామపక్షాల కషి ఫలితమేనని అన్నారు. పేదరికంలో ప్రపంచంలోని 121 దేశాలలో మన దేశం 107వ ర్యాంకులో ఉదందన్నారు. ఇప్పటికే 19శాతం గ్రామాల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మోడీ హామినిచ్చి వున్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్షలాదిగా ఖాళీగా ఉన్నాయని, దళిత, గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలన్నారు. ఈ కార్యక్ర మంలో వెలిశెట్టి రాజయ్య, శేఖర్, రవికుమార్, కోమల, స్వర్ణలత, మహేందరు, రమేషు, రవి, మల్లేష్, చౌదర్ రాజయ్య, గాట్ల రజిత, శారద, రోజా, తదితరులు పాల్గొన్నారు.

తునికాకు బోనస్ కోసం కూలీల ఆందోళన

తాడ్వాయి రేంజ్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ- తాడ్వాయి

తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు రాకుండా, తునికాకు కోయని వారికి ఒక్కో కుటుంబంలోనే నలుగురుంటే ఆ నలుగురు సభ్యులకు లక్షల రూపాయల తునికాకు బోనస్ డబ్బులు పడ్డాయని శుక్రవారం మండల కేంద్రంలోని తాడ్వాయి రేంజ్ ఆఫీస్ ముందు నర్సింగాపూర్ ఇంద్రనగర్ తాడ్వాయి గ్రామాలకు చెందిన తునికాకు కూలీలు, మహిళలు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తాడ్వాయి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆకు సేకరించిన వారికి బోనస్ పడలేదని, ఆకు సేకరించని వారికి డబ్బులు ఎలా పడ్డాయని రేంజ్ అధికారి చౌకత్ అలీని నిలదీశారు. ఫారెస్ట్ అధికారులు(బీట్ ఆఫీసర్), తునికాకు కళ్ళేదారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వారి బంధువులకు, దోస్తులకు, వారికి అనుకులంగా ఉన్న కుటుంబాలకు మాత్రమే బోనస్ ఇచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. తునికాకు కూలీల బోనస్ గోల్మాల్ చేసిన ఫారెస్ట్ అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కలెక్టర్, జిల్లా అటవీశాఖ అధికారి స్పందించి సమస్యను పరిష్కరించి తునికాకు సేకరించిన కూలీలకు బోనస్ డబ్బులు పడే విధంగా చూడాలని కోరారు.

తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

తునికాకు కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు భూటారం గ్రామానికి చెందిన తునికాకు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్నా కార్మికులకు రావాల్సిన రాయితీలు అందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఫారెస్ట్ సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం వల్ల సకాలంలో కార్మికులకు నగదు అందడం లేదని ఆరోపించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, వెంకటాపురం సిపిఎం పార్టీ నాయకులు కట్ల నరసింహాచారి, కంతేం సత్యం, సోయం కమల, తోలం వెంకటనారాయణ సోయం సత్యమ్మ కుడుముల సమ్మక్క పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండలాన్ని విస్మరిస్తే సహించేది లేదు

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ముస్లీం మైనార్టీల భారీ ర్యాలీ..

నవతెలంగాణ-మహాదేవపూర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలో మహాదేవపూర్ మండలానికి, మండలంలోని గ్రామాలకు నైజాం కాలం నాటి నుండి నేటి వరకు చరిత్ర ఉందని, దీనిని విస్మరిస్తే సహించేది లేదని, తక్షణమే మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ముస్లిం మైనార్టీలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మదీనా మస్జిద్ ప్రధాన కార్యదర్శి మిన్ను భాయ్ ఆధ్వర్యంలో కాటారం రెవెన్యూ డివిజన్‌పై అభ్యర్థన వ్యక్తం చేస్తూ మహదేవపూర్ మండలానికి రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ స్థానిక మదీనా మస్జిద్ నుండి ముస్లిం మైనార్టీలు రెవెన్యూ డివిజన్ సాధన సమితి



కన్వీనర్, కోఆర్డినేటర్ తో కలిసి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బుడుగజంగాల కులస్తులకు సంఘీభావం తెలిపి మండలం సాధించే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మహదేవపూర్ రెవెన్యూ డివిజన్ కోసం దరఖాస్తులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు ఇంతియాజ్ బెగ్ ప్రధాన కార్యదర్శి విల్లు భాయ్ మాట్లాడుతూ మహదేవపూర్ మండలంలో అన్ని వనరులు, వసతులు ఉన్నప్పటికీ రెవెన్యూ డివిజన్‌కు ప్రభుత్వం వెనకడుగేయడం మండల ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్లు మైనార్టీలు అబ్దుల్ గానీ, మొహమ్మద్ చౌశ్, షేక్ సులేమాన్ ఎండి అవెస్, సయ్యద్ జావిద్ షేక్ మొఖేద్, షేక్ నసీం, షేక్ అఫ్జల్, షేక్ అయ్యుబ్, మశుక్ అలి, ఎండి ముఖఫర్, షేక్ అహ్మద్, అన్సార్ ఖురేషి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.



100శాతం ఫలితాలు సాధించాలి

ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గిరిజన విద్యా సంస్థల్లో 2023-24లో పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి కషి చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో ములుగు, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్, జనగామ డిప్యూటీ డైరెక్టర్లతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడారు. గత సంవత్సరలో నిర్వహించిన పదవ తరగతి ఫలితాలను పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సంవత్సరం 100 రోజుల యాక్షన్ ప్లాన్ కోసం హెడ్మాస్టర్‌లు, మ్యాథమెటిక్స్, జనరల్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు మంచి ఫలితాలు రాబట్టేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు మ్యాచింగ్ బ్యాచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మ్యాథమెటిక్స్ లో తక్కువ ఫలితాలు నమోదు చేసిన పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇంగ్లీషులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక స్టడీ మెటీరియల్ సిద్ధం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో కనీసం ముగ్గురు విద్యార్థులను 10/10 జీపీఎస్ వచ్చేలా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలను ప్రతి నెలలో రెండుసార్లు పర్యవేక్షించాలన్నారు. మ్యాథమెటిక్స్ జనరల్ సైన్స్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నుండి ఒకరు వారి గ్రూప్ నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు పోచం, మంకీడి ఎర్రయ్య, ఏటీడీవోలు దేశిరం, భాస్కర్, ఏసిఎంఓలు రవీందర్, హీరోలాల్, శ్రీరాములు రవిశంకర్, జీసీడీఓ సుగుణ, ఆర్పీలు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, తేజ, సంపత్ కుమార్ , చెంచయ్య, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం సెప్టెంబర్ 02, 2023 www.navatelangana.com

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మంగపేట

మహిళా సంఘాల సహాయకుల (వివోఏలు) గౌరవ వేతనాన్ని రూ.8000కు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీవోఏలు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండల కేంద్రం లోని జ్యోతి మండల సమాఖ్య ఆవరణలో వీవోఏల సమావేశం ధూళి పాల గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. వీఓఏల జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తేబోయిన రమేష్ హాజరై కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల మండల శాఖ కార్యదర్శి కల్పన, వివోఏ లు స్వప్న రాధ శ్రీలత, రాణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ వెంకన్న



నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను శుక్రవారం ములుగు జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ వెంకన్న స్థానిక తహసీల్దార్ తోట రవీందర్‌తో కలిసి దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక ముక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు, ఎండోమెంట్ అధికారులు అమ్మవారి ప్రసాదం సమర్పించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై డేగల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సమస్యలు పట్టించుకోరా ?



నవతెలంగాణ-మంగపేట

మంగపేట మండల కేంద్రంలో నూతన వైద్యశాల నిర్మించి ఆధునికరించారు. ఆస్పత్రి ప్రధాన ద్వారం ముందు కొత్త నేమ్ బోర్డు ఏర్పాటు చేశారు. అలాగే పెద్ద పెద్ద అక్షరాలతో పెద్ద బోర్డ్‌ను ప్రధాన ద్వారం ముందు గతంలోనే ఏర్పాటు చేశారు. ఆస్పత్రి అధికారులు నాటి నుండి నేటి వరకు ఆ బోర్డ్ నిర్వాహణను పట్టించుకోలేదు. కాలక్రమంలో అది శిథిలమవుతూ వచ్చింది. నేమ్ బోర్డ్‌కు ఊతగా ఉన్న ఇనుప పైపులు ఒక వైపు విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. అదూ పైపును పిల్లర్ కు అనుసంధానిస్తూ తాత్కాలికంగా వైరుతో కట్టి అధికారులు సరిపుచ్చుకున్నారు. ప్రమాదవశాత్తు ఆస్పత్రికొచ్చే రోగులపై పడితే బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి నేమ్ బోర్డ్‌కు మరమ్మతులు చేపించాలని, లేదంటే పూర్తిగా తొలగించాలని ఆసుపత్రికొచ్చే వారు కోరుతున్నారు. ఆరోగ్య కేంద్రం వరకు సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లే వారికి దారి కనిపించక ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో విష కీటకాల భారీన పడే ప్రమాదముందని అధికారులు స్పందించి ప్రధాన ద్వారం నుండి ఆస్పత్రి వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

2, 3 తేదీల్లో ఓటర్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ - ములుగు

ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటర్ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకుని ఓటర్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, పేరు లేకుంటే ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఓటరు వివరాల్లో సవరణలు అవసరమైతే ఫారం-8 నింపాలన్నారు.

పీఎంఏజెఏవై పథకం కింద ధరఖాస్తులు స్వీకరణ

ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహణ అధికారి తులా రవి

నవతెలంగాణ - ములుగు

ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుధమ్ యోజన(పిఎం ఏజెఏవై) 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి తులా రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గతంలో ఎస్సీ - కార్పొరేషన్ ఓబిఎంఎంఎస్ వెబ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే వారి పేర్లను సంబందిత ఎంపీడీవో కార్యాలయంలో సరిచూసుకోవాలన్నారు. ఎంచుకున్న స్కీమ్‌కి సంబంధంచిన మొత్తం వ్యయంలో బ్యాంక్ వాటా, లబ్ధిదారుడి వాటాకు సంబందించిన మొత్తాన్ని సంబంధిత బ్యాంక్ నుండి బ్యాంక్ కాన్సెంట్, బ్యాంక్ సమ్మతి పత్రంతోపాటు కుల, ఆదాయం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు నఖలు, పాస్ పోర్టు సైజు ఫోటో ఈనెల 30 లోపు ఎంపీడీవోలకు సమర్పించాలని అన్నారు. గడువు ముగిసిన తరువాత వచ్చిన ప్రతి పాధనలు స్వీకరించరని ఆయన తెలిపారు.

అడవి కోడిని వేటాడి చంపిన ముగ్గురిపై కేసు

అటవీ క్షేత్ర అధికారి డి శంకర్


నవతెలంగాణ- ములుగు

అడవి కోడిని వేటాడి చంపి మంటల్లో కాల్చిన ముగ్గురిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ములుగు అటవీ క్షేత్ర అధికారి డోలి శంకర్ తెలిపారు. శుక్రవారం అడవి క్షేత్ర కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. అటవీశాఖకు అందిన సమాచారం మేరకు రాయనిగూడ, కొత్తూరు గ్రామ శివారులో పల్లెర్ల శ్రీకాంత్, దయ్యాల శ్రీకాంత్, గోగుల సురేష్ అటవీ జంతువులను వేటాటి వీడియోలు తీసి యూట్యూబ్ ఛానల్ విలేజ్ థింగ్స్ లో అప్‌లోడ్ చేశారని తెలుసుకుని వారిని అదుపులోకి తీసుకుని కసు నమోదు చేసినట్లు అటవీ క్షేత్ర అధికారి శంకర్ తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ నెల క్రితం ఫోన్ పోగొట్టుకోగా స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే ఎస్ఐ మస్తాన్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ వెబ్ సైట్‌లో పొందుపరిచి లొకేషన్ ఆధారంగా ఫోన్ కనిపెట్టి భాదితుడికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదిస్తే సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా కనిపెట్టవచ్చని అన్నారు.



ఆలయ నిర్మాణనానికి విరాళం అందజేత

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి మంజూరు నగర్‌లో లోకకల్యాణం కోసం నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి దంపతుల కు గణపురం సొసైటీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి రూ.51116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. దైవ కార్యంలో అందరూ బాగస్వామ్యులు కావాలని అన్నారు. కాగా 5,6,7,8 తేదీల్లో ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని అందరు హాజరు కావాలన్నారు.

కోటగుళ్ళు దేవాలయానికి నూనె వితరణ



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి ఉదయలక్ష్మి జగన్ మోహన్‌రావు దంపతులు రూ.5 వేల విలువైన నూనె క్యాన్లను శుక్రవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనెను అందజేసిన ఉదయలక్ష్మి జగన్ మోహన్‌రావు దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపింది.



ఘనంగా 'నా భూమి, నా దేశం' కార్యక్రమం

నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రం లోని శివాలయం ప్రాంతంలో శుక్రవారం బీజేపీ శ్రేణులు 'నా భూమి, నా దేశం' కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపు మేరకు మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద మహేష్, నాయకులు గొప్ప స్వామి, కొర్నెబెల్లి సేనాపతి, ఆలం శ్రీను, వల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కు

నవతెలంగాణ- ములుగు

ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ అనేది భిక్ష కాదు... హక్కు అని ఎస్టీయూ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సిరుప సతీష్ కుమార్ అన్నారు. సీపీఎస్ రద్దుకు మద్దతుగా శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సమాజంలో అములు చేయడానికి, సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులను జాతికి అందించడానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల కృషి ఉంటుందని అన్నారు. వారికి రావాల్సిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులతో దోబూచులాడకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి దానికి కావలసిన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా అందించాలని కోరారు. ఐదు సంవత్సరాలు పదవిలో కొనసాగే శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులకు పాత పెన్షన్ విధానం ఉన్నప్పుడు సుమారు 30 సంవత్సరాల పాటు ఉద్యోగం చేసే ఒక ఉద్యోగికి పాత పెన్షన్ ఇవ్వడానికి అశ్రద్ధ చేయొద్దన్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అజ్మీర దశరథ్,



జన్ను శాంసన్, కొండ్లె కష్ణమూర్తి, తాడిచెర్ల రవి, హమీద్, శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : జాక్టో పిలుపుమేరకు ఎస్టీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 1సెప్టెంబర్ 2004 నుంచి నుండి అమలవుతున్న నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణ అనంతరం భద్రత లేని జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కని, అది బిక్ష కాదని గతంలోనే న్యాయస్థానం తీర్పుని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మధ్య రిటైర్ అయిన కాంట్రి



బ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగులకు వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే తక్కువగా వస్తున్నదని అన్నారు. ఉద్యోగులు జీవితకాలం సేవ చేస్తున్నందుకు వారి భద్రత ప్రభుత్వాల బాధ్యత అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఒపిఎస్ అమలు చేస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. ఎస్టియు సంఘ బాధ్యులు రమేష్ నాయక్, అశోక్, సతీష్ కుమార్, శంకర్, సదయ్య, శ్రీను, మండల ఉపాధ్యాయులు కుమారస్వామి, జగన్‌నాయక్, జయ భాస్కర్, యోగానంద్, నాగరాజు, శివకష్ణ, శ్రీను, సతీష్, వెంకట నరసమ్మ సవిత, సుజాత, శారద, రజిత పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా...

సామాజిక న్యాయవేదిక మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ

నవతెలంగాణ- తాడ్వాయి

నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా అని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ అన్నారు. మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను సామాజిక న్యాయవేదిక నేతలు, యాదవ సంఘం నేతలతో కలిసి వచ్చి శుక్రవారం వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మడే పూర్ణిమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై వివక్షత చూపుతోందన్నారు.



రాష్ట్రంలో పాలు దొరుకుతాయో లేవు కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుందని విమర్శించారు. యువతను మద్యానికి బానిసలుగా చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులుగా, సోమరులుగా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. నేను కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, టిక్కెట్ రాకపోయినా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కూడా బరిలో ఉంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే ఏజెన్సీలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతానని ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏసబోయిన సాంబయ్య యాదవ్, విద్యార్థి జిల్లా అధ్యక్షులు కొప్పుల రవీందర్, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ వంగ రమేష్ యాదవ్, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షులు కూరాకుల భారతి, నాయకులు దేవకి రాణి, కాంగ్రెస్ నాయకులు ఘటికారి రామారావు, రాజాలు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గోదావరి ముంపు గిరిజన బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గోదావరి వరదలకు ముంపునకు గురైన బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం ముందు వెంకటాపురం మండలం టేకుల బోరు గ్రామానికి చెందిన గోదావరి వరద ముంపు బాధితులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులబోరు గ్రామాన్ని 1986 నుండి ఏటా గోదావరి ముంపునకు గురి కావడం, గిరిజనులకు ఆస్తి నష్టం సంభవించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు ఉందని తెలిసినా ప్రభుత్వ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో గిరిజనులు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వాలు గిరిజనులను పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం వచ్చే పరిస్థితి లేదన్నారు. పాలెం వాగు ప్రాజెక్టు రెండు దఫాలు తెగిపోవడంతో గిరిజనులు ప్రాణాలు సైతం అరచేతిలో పెట్టుకొని పరుగులు తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. అధికారులు స్పందించి గ్రామానికి సమీపంలో ఉండే ప్రభుత్వ భూమిని 52 గిరిజన కుటుంబాలకు కేటాయించి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించి గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటిడిఏ పిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్, వెంకటాపురం మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహచారి, కంటేం సత్యం, ముంపు బాధితులు నల్లబోయిన వెంకటేశ్వర్లు, తాటి చిన్ని నాగమ్మ, తాటి చిన్ని సమ్మక్క, బాడిస స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బియ్యం,నగదు ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన అల్లెం బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి శుక్రవారం ఏఐసీసీ మహిళా అధ్యక్షురాలు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ సూచనల మేరకు పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ యాషాడం మల్లయ్య పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి 50 కేజీల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు అంబటి రవి, భూషబోయిన పుల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన శ్రీను, నీటి సంఘం మాజీ అధ్యక్షులు అంబటి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు దుబ్బాసి సుధాకర్, మాజీ సర్పంచ్ కుడుముల సారయ్య, నాయకులు సిద్దబోయిన నర్సింగరావు, కామగాని నర్సింగరావు, పర్షబోయిన నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మతుల కుటుంబాలకు అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బొమ్మపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ఆక్సిడెంట్ లో పీక పెద్ద మల్లయ్య, గుండెపోటుతో గోశిక సమ్మయ్య మృతిచెందారు. శుక్రవారం బాధిత కుటుంబాలను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.2000 వేలు, రైస్ బ్యాగ్ చొప్పున అందజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింత కింది రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, మస్కా శంకర్, నేన్నాల రాకేష్, శీలం వినీత్, చేకుర్తి సందీప్, మడిగా ప్రవీణ్, అఫ్రోజ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-రేగొండ

గోరుకొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు మాచపాక తిరుపతి తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని స్థానిక జెడ్పీటీసీ సాయిని విజయ భర్త ముత్యం పరామర్శించి రూ.4000 ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు మాటిక సంతోష్, గ్రామ అధ్యక్షులు తౌటు అశోక్, ఉపాధ్యక్షులు అల్లె శంకర్, యూత్ అధ్యక్షులు పల్లెబోయిన రాజేందర్, ఉపసర్పంచ్ ఒన్నాల రమేష్, ఒన్నాల ప్రభాకర్, సోషల్ మీడియా వంగరి శంకర్, మాచపాక రమేష్, బండి రంజిత్, వేల్పుగొండ సారయ్య వట్టేపెల్లి ఐలయ్య, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు @ 3వ రోజు

నవతెలంగాణ-మహాదేవపూర్

రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ, మండల బేడ బుడగ జంగాల సంఘం అధ్వర్యంలో మండలం కేంద్రంలోని అంబేద్కర్ భవనం ముందు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 3వ రోజు కొనాసాగాయి. ఈ సందర్భంగా మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ మోటం, కో ఆర్డనేటర్ సురేశ్ , వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. అన్ని వనరులు ఉన్న మండలం భౌగోళికంగా అనువుగా ఉందని రెవెన్యూ డివిజ న్‌గా మహాదేవపూర్ ను ఎర్పాటు చేయాలని కోరారు. బేడబుడగ జంగాల సంఘం మండల అధ్యక్షులు మోతె సారయ్య, ఉపాధ్యక్షులు కొండపల్లి రాములు, సహాయ కార్యదర్శి మోటం యాకయ్య, తుర్పటి కుమారస్వామి, పస్తం రవి, కళ్యాణం సురేశ్, రమేష్ కొండపల్లి రాజబాపు, సాధన కమిటీ కో కన్వీనర్‌లు గడ్డం స్వామి, ధర్మయ్య దుర్గయ్య పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజనకు సహకరించాలని వినతి

మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ సాధనకు అన్ని పార్టీల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీ సహకరించాలని కోరుతూ శుక్రవారం రెవెన్యూ డివిజనల్ సాధన కమిటీ సభ్యులు వినతిపత్రాలు అందజేశారు. రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ లోక్ అదాలత్ : ఎస్సై సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

నేడు భూపాలపల్లి కోర్టులో జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొడవలు వద్దు రాజీమార్గమే ముద్దు అనే నినాదంతో ప్రజల ముందుకెళ్లాలన్నారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒక నిర్ణయానికి వస్తే సమస్య ఇప్పుడే సమసి పోతుందన్నారు. యాక్సిడెంట్, కొట్టుకున్న చీటింగ్, వివాహ బంధానికి సంబంధించి, చిన్న చిన్న దొంగతనం కేసులతోపాటు కరోనా కాలంలో నో మాస్క్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులను నేషనల్ లోక్‌అదాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

21 వరకు దరఖాస్తుల గడువు పొడిగింపు

ములుగు బాలుర ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ ఎన్నెం విజయమ్మ

నవతెలంగాణ - ములుగు

దూర విద్యా విధానంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్లో దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 21 వరకు తేదీ పొడిగించినట్లు ములుగు బాలుర ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ ఎన్నెం విజయమ్మ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు, గృహిణులు, రెగ్యులర్ విద్య చదువుకోవడానికి అవకాశం లేని విద్యార్థులు ఓపెన్ స్కూల్ విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, సిఇసి,హెచ్ఇసి గ్రూపులలో ఇంటర్ కోర్సులో చేరడానికి సెప్టెంబర్ 21వ తేదీ వరకు రాష్ట్ర అధికారులు పొడిగించారని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోగాని, పాఠశాలలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్(9948427050)ను సంప్రదించాలన్నారు.

నేడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి వేడుకలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ వర్ధంతి కార్యక్రమం ఉంటుందని, జిల్లా, మండల నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, సహకార సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ అధ్యక్షులు, తదితరులు అందరూ హాజరు కావాలని కోరారు.

నేడు, రేపు ఓటర్ నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు, రేపు మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ అధికారులు ఓటరు నమోదు కోసం విధులు నిర్వహిస్తారని తహసీల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్ మాట్లాడారు. జిల్లా పోలింగ్ అధికారి కలెక్టర్ ఆదేశాను సారం ఓటరు నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు లేని వారు ఓటరు జాబితాలో తప్పులను సరి చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు.

ఓటర్ల జాబితా ప్రచురించాలి : తహసీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని 22 పోలింగ్ స్టేషన్ల బూత్ లెవల్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాను ప్రచురించాలని తహసీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ యువ ఓటరోత్సవం కార్యక్రమం 22 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. అన్ని కేంద్రాల్లోని బీఎల్ఓలు అందుబాటులో ఉంటూ నూతన ఓటర్లను నమోదు, సవరణ కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఇప్పటికి మొత్తం 20,425 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు10,252, పురుషులు 10,173 ఉన్నట్లు తెలిపారు. ఆర్ఐ సరితా, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులకు భర్తీ ప్రక్రియ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న మహిళా ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయడానికి గత నెల జులై - 2023 లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న బయాలజీ సిఆర్టి (01) పోస్టు మెరిట్ జాబితా జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు నోటీస్ బోర్డులో పెట్టారని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి శుక్రవారం తెలిపారు. 1:3 జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో నేడు ఉదయం 10 గంటలకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కి డీఈవో ఆఫీస్‌లో హాజరు కావాలని అన్నారు. మరింత సమాచారం కోసం 9581522166లో సంప్రదించొచ్చని సూచించారు.

నేడు హరిహర క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలోని హరిహర క్షేత్రంలో శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మాచినేని రాధాకృష్ణ తెలిపారు. నేడు మధ్యాహ్నాం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మీసం మెలేసిన కొండా మురళీ.. తొడగొట్టిన ఇనగాల

ఫ్లెక్సీలో కొండా ఫొటో లేకపోవడంతో మార్మోగిన సభా ప్రాంగణం - నీళ్లు మింగిన ఇనగాల - అర్ధాంతరంగా సమావేశం రద్దు





నవతెలంగాణ-ఆత్మకూర్

అంచనాలకు మించి భారీ సంఖ్యలో పరకాల నియోజక వర్గం స్థాయి సమావేశానికి కొండా మురళీ అనుచరులు తరలిరావడంతో సభా ప్రాంగణమంతా జై కొండా జై జై కొండా అనే నినాదాలతో మార్మోగింది. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రవీంద్రఉత్తమ్‌రావ్ దాల్వి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకటరామిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య ముందుగా వనదేవతలను దర్శించుకుని అనంతరం ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వేదికపై ఉన్న ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఫోటో లేకపోవడంతో కాంగ్రెస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు, కొండా వర్గీయులు జై కొండా అంటూ భారీఎత్తున నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. వచ్చిన అతిథులు నినాదాలు చేస్తున్న వారిని శాంతింప చేసేందుకు ఇనగాల ఫ్లెక్సీ తీయాలని నాయకులు, కార్యకర్తల కోరిక మేరకు చెప్పడంతో ఇనగాల వెంకట్రాంరెడ్డి ఫ్లెక్సీ తొలగించమని తన వర్గీయు లతో నినాదాలు చేయించారు.

దీంతో వచ్చినవారు సమావేశాన్ని నిర్వహించాలంటే మీరు శాంతించాలని అనడంతో ఫ్లెక్సీతొలగించాలని పట్టుబట్టారు. దీంతో ఆగ్రహించిన ఇనగాల వెంకట్రాంరెడ్డి మైకు తీసుకొని సభను రద్దు చేస్తున్నామని ప్రకటించారు. దీంతో సభా వేదికపై ఉన్న అతిథులు దిగి వెళ్లిపోతుంటే కార్యకర్తలు, నాయకులందరూ సభా ప్రాంగణం ముందుకు వచ్చి జై కొండా అంటూ నినాదాలు చేసి ఇక్కడ మీరు మాట్లాడాలని పట్టుపట్టారు. దీంతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రచారరథం ఎక్కి ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో జై కొండా..జై జై కొండా, పరకాల గడ్డ.. కొండా అడ్డ అంటూ భారీ నినాదాలు చేస్తూ మీరు మీసం మేలివేయాలని పట్టుపట్టారు. కార్యకర్తల అభీష్టం మేరకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మీసం మేలేయడంతో అది చూసి తట్టుకోలేని ఇనగాల వెంకట్రాంరెడ్డి కారు పైకి ఎక్కి ఇనగాలవర్గీయుల మధ్య తొడగొట్టారు. టికెట్ నాకేవస్తుంది నాకు ఎదురు ఎవరూ లేరు అంటూ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నా టికెట్ కోసం ఎంత దూరమైనా వెళ్తానని ఈసారి ఊరుకునే ప్రసక్తే లేదని ఇనగాల అన్నారు. 24గంటలు నియోజకవర్గంలో సేవ చేస్తున్న నాకు ఇవ్వకుండా టికెట్ ఎవరికి ఇస్తారని నాకు పోటీగా ఎవరు వస్తారో చూస్తా అని సవాల్ విసిరారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సౌజన్యపై ఇనగాల వర్గీయుల దాడి ...

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి తో పాటు ప్రచార రథం ఎక్కిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్యపై ఇనగాల వర్గీయులు గౌండ్లదాన అంటూ కులం పేరు పెట్టి నానా విధాలుగా దూషించారని భీమగాని సౌజన్య ఆవేదన వ్యక్తంచేశారు. ఆమె భర్తను ఇనుగాల వర్గీయులు కాలర్‌పట్టి దాడిచేయడం హేయమైన చర్య అని ఖండించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నన్ను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నా, ఎంపీపీ అవిశ్వాసానికి పెట్టేందుకు ప్రయత్నించినా ఎవరు స్పందించలేదని మగరాయుడులా నేను కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నానన్నారు. సొంత పార్టీ వారే దాడి చేయడం సిగ్గుచేటని రెండేళ్లుగా తిరిగినా కూడా ఇనగాల వెంకట్రాంరెడ్డి నన్ను పట్టించుకోలేదని ఈరోజు నాపై దాడి చేయిస్తాడా అని ఆమె మండిపడ్డారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని నాకు న్యాయం జరిగేలా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసి విషయాన్ని వివరిస్తానన్నారు.

దొంగ యువకుల అరెస్ట్

నవతెలంగాణ-ధర్మసాగర్

జల్సా లకి అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న యువకుల అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం జైలుకు పంపినట్లు స్థానిక సీఐ కే.శ్రీధర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు, మూడు రోజులుగా ధర్మసాగర్ మండల పరిధిలోని గ్రామాలలో ఆగి ఉన్న ట్రాక్టర్ బ్యాటరీలను దొంగిలించిన విషయంలో ట్రాక్టర్ యజమానులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సాయిపేట క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తూ ట్రాక్టర్ బ్యాటరీలను దొంగిలించి పారిపోతున్న నలుగురు యువకులు పట్టుకున్నట్లు తెలిపారు. వారు మండలంలోని కరుణాపురంకు చెందిన అంబాల మహేష్, కుమ్మరి ప్రవీణ్, భాస్కకుల అఖిల్, మారపాక అనూప్‌కుమార్, యవకులను పట్టుకొని జుడీష్యల్ కస్టడీ నిమిత్తం జైలుకి పంపనైనది. వీరి వద్ద నుండి 50 వేల విలువగల 6 ట్రాక్టర్ బ్యాటరీలు, 1 గ్యాస్ సిలెండర్, 01 టి ఫ్లాస్క్ రికవరీ చేసినట్లు ఆరోపించారు. ఈ సమావేశంలో ఎస్సైలు బి.రాజు,పి.ఫిలిప్ రాజు, సిబ్బంది రవి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మమ్మురంగా వాహన తనిఖీలు

తనిఖీల్లో పాల్గొన్న ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్



నవతెలంగాణ-శాయంపేట

పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని శాయంపేట మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద పరకాల సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మమ్మురంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పాల్గొని వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వాహనాలలో మద్యం, డబ్బులు సరఫరా చేయకుండా పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ముందస్తు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్, రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, పోలీసులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండల పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ లో సిఐ వేణు శుక్రవారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుచర్యలో భాగంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాల్లో పాల్గొంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు. అనంతరం ఎనిమిది మందిని కాజీపేట తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

కడియంను కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండలో డిప్యూటీ మాజీ సి ఎం,ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం కడియం నివాసానికి వరంగల్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం,నాయకులు నరుకుడు రవీందర్, మందసాంబరాజు, కందిక సునీల్ తదితరులు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలోని నాగారం సూరిపల్లి, చిన్నకోర్పోల్ గ్రామాల్లో ఇటీవల మార్చిలో కురిసిన వర్షానికి పంట నష్టం జరిగింది. పంట నష్టం జరిగిన రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిహారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్. జెడ్పీటీసీ లావుడ్య సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘానికి సూరయ్య, సూరిపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఘంట దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు సుదర్శన్, గీతాభాస్కర్, వెంకట్‌రెడ్డి, బాలాజీ, ఆశమ్మ, ఎంపీటీసీ లక్ష్మి భాస్కర్, నర్సంపేట ఏడిఏ టి.శ్రీనివాస్‌రావు, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈఓ నాగరాజు, రాజేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని అందరిలో పెంపొందించాలి

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

దేశభక్తిని స్వాతంత్ర స్ఫూర్తిని అందరిలో పెంపొందించాలని గుండు సుధారాణి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించు కొని జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాల చేపట్టామని నగర మేయర్ గుండు సుధారాణి నేడు తెలిపారు. భారత దేశ 75 ఏళ్ల వజ్రోత్సవాల ముగిం పు ఉత్సవాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ఘనంగా హైద్రాబాద్ లో నిర్వహి స్తున్న నేపథ్యంలో మేయర్ గ్రేటర్ వరంగల్ లో గత ఆగస్టు మాసంలో 15 రోజుల పాటు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలను అడుగడుగునా దేశభక్తి భావన, స్వాతంత్ర్య స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో గత సంవ త్సరం ఆగస్టు 8 నుంచి 22 వరకు స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాలను 66 డివిజన్ లలో అంగరంగ వైభవంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులు ఉద్యోగులు, ఉన్నతాధికా రులు, ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు, యావత్ గ్రేటర్ వరంగల్ ప్రజలు ఈ ఉత్సవాలల్లో ఉత్సాహంగా పాలు పంచుకోన్నార న్నారు.దేశంలోనే 15 రోజులపాటు స్వతంత్ర భారత వజ్రోత్సవాలు అంబరాన్నంటేలా నిర్వ హించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర నికే దక్కిందని అన్నారు.

దళితబంధు ఓ నాటకం : డీఎస్‌పీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

కేవలం దళితులఓట్లు తగ్గించుకునేందుకు బీఆర్ఎస్ దళిత బంధు,పేరిట కొత్త నాటకానికి తెర లేపిందని, అధికార పార్టీ నాయకులకే నా దళిత బంధు అని, బిఎస్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుండాల మదన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పార్టీ కన్వీనర్ ఒంటరి రాములు అధ్యక్షతన జరిగిన డీఎస్పీ మండల విస్తతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. దళిత బంధు పేరిట దళితులను గత రెండుసంవత్సరాలుగా మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, నర్సంపేట ఇన్చార్జి బుర్రి సాగర్, నాయకులు శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ద్వేయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని పాత ముగ్దుంపురం మహమ్మదీయ మజీద్ ప్రహరీ నిర్మాణానికి 15 లక్షలు మంజూరయ్యా అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మైనార్టీలు కతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య బీ అర్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ ,మజీద్ గురు అజీజ్, అన్సారీ మజీద్, కమిటీ అధ్యక్షులు పాషా, ఉపాధ్యక్షులు పటాన్ వలి, సుభాన్ అంకుష్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు

అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్



నవతెలంగాణ-వరంగల్

వర్షాకాలం నేపథ్యంలో కీటక జనిత వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ అనిసుర్ రషీ ద్ అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో అ ర్బన్ మలేరియా, శానిటేషన్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశం లో బయాలజిస్ట్ మాధవరెడ్డి తో కలిసి పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కమీషనర్ అదేశానుసారం 66 డివిజన్‌ల వారిగా దోమల నివారణకు ఫాగింగ్ చేయడంతో పాటు నిలువ ఉన్న నీటి లో ఆయిల్ బాల్స్ వేయించాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని గృహాల నుండి చెత్త సేకరణ విధిగా జరిగేలా శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజ ర్‌లు సాంబయ్య, నరేందర్, భాస్కర్, శానిటరీ,హెల్త్ ఇన్స్పెక్టర్‌లు, హెల్త్ అసి స్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

2023 అక్టోబర్ 1నాటికి వయస్సు 18 ఏళ్లలు నిండిన యువతీయువకులు కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి శుక్రవారం తెలిపారు. ఓటరు నమోదు చేయుటకు బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఈనెల 2, 3 తేదీల్లో అందుబాటులో వుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి పేరు ఓటరు లిస్టులో నమోదు వున్నదా లేదా చూసుకోవాలని, ఒకవేళ ఓటరుగా నమోదు లేకుంటే ఫారం -6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

మడేలయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మట్టెవాడ

రజకుల ఆరాధ్య దేవుడు మడెలయ్య బోనం, పండగ వేడుకలు కిల వరంగల్ లో రంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ రజక కులస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా రజక కుల పెద్దలు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానం చేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, భైరబోయిన ఉమా దామోదర్, కుల పెద్దలు గట్టికొప్పుల నర్సయ్య, గట్టికొప్పుల బిక్షపతి, రమేష్, శ్రీధర్, రాజు, రమేష్, రాజేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సెల్లర్ కాన్ క్లేవ్ ను నిర్వహించిన ఫ్లిప్ కార్ట్

నవతెలంగాణ-వరంగల్

భారతదేశంలోని స్వదేశీ మార్కెట్స్ అయిన ఫ్లిప్ కార్ట్, దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా, తెలంగాణలోని హైదరాబాద్ లో సెల్లర్ కాన్ క్లేవ్ ను విజయవంతంగా నిర్వహించింది. దీనిలో 150 కంటే ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, విక్రేతలకు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి అవకాశాలను కల్పిస్తుంది. పండుగల సీజన్ కు ముందు ముగిసే ఈ కార్యక్రమం కస్టమర్ డిమాండ్లు, కొనుగోలు ధోరణులు, ఫ్లిప్కార్ట్ మార్కెట్లోని ఇతర వృద్ధి-సంబంధిత ప్రణాళికలపై లోతైన పరిజ్ఞానంను అందించింది, ఇది చాలా కాలంగా ఎదురుచూస్తున్న ది బిగ్ బిలియన్ డేస్ కోసం వారి సంసిద్ధతను పెంచుతుంది. ఫ్లిప్కార్ట్ యొక్క వార్షిక ఫ్లాప్ ఈవెంట్ యొక్క 10వ ఎడిషన్, ది బిగ్ బిలియన్ డేస్ సమీపిస్తున్నందున, సెల్లర్ వారి వ్యవస్థాపక ప్రయాణంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానం మరియు సాధనాలతో విక్రేతలను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి : తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దవంగర

ఓటర్ జాబితాను బూత్ లెవల్ అధికారులు అత్యంత పారదర్శకంగా రూపొందించాలని తహశీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023లో భాగంగా పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ ప్రక్రియలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అధికారులు నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై మండల వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేపట్టాలని, ముసాయిదా ఓటరు జాబితాపై సెప్టెంబర్ 19 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరిస్తామని,ఈనెల 2,3 తేదీల్లో ప్రత్యేకశిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా సంబంధించిన 6,7,8 దరఖాస్తు ఫారాలు బూత్ స్థాయి అధికారుల వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి : సోమయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామంలో నిర్వహించిన 'మేరా మాటీ- మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరించి కలశాలు తయారు చేసి జాతీయజెండాతో దేశవ్యాప్తంగా ఐక్యతను చాటడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ప్రతీ గ్రామంలోని పెద్దగొల్ల, గౌడ దగ్గర నుంచి మట్టిని సేకరిస్తామని చెప్పారు. కలశాలు తయారు చేసి,వాటిని మండల కేంద్రాలకు మండల కేంద్రం నుంచి జిల్లాకు, జిల్లా నుంచి రాష్ట్రానికి, అక్కడి నుంచి ఢిల్లీకి తరలించి అక్కడ ఓ స్థూపం నిర్మించి ఐక్యతను చాటనున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్ రెడ్డి, బీజేపీ ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెరబోయిన కుమార్, తలారి సోమయ్య, కొయ్యేడి ముఖేష్ గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

రైతు రణభేరి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కురవి

ఈనెల 7న కిసాన్ బచావో-భారత్ బచావో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరగనున్న రైతు రణభేరి సభను విజయవంతం చేయాలని భారత్ బచావో జాతీయ కౌన్సిల్ సభ్యులు జై సింగ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో భారత్ బచావో నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా చైర్మన్ పొట్ల నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జై సింగ్ పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జై సింగ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతులను వేరు చేసేందుకు కుట్రలు చేస్తుందని, వ్యవసాయ భూమిని వ్యాపార వస్తువుగా మార్చి బడా కార్పొరేట్ క్షేత్రాలకు చౌకగా అమ్మేందుకు పన్నాగం పన్నుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను అన్యాయం చేస్తుందన్నారు. భూగర్భంలో ఉన్న ఖనిజ సంపదను ప్రైవేటు పరం చేసేందుకు యత్నిస్తుందని భారతీయ జనతా పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రైతులు బిచ్చగాళ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. రైతురణ భేరి సభను విజయవంతం చేసేందుకు వివిధ పార్టీల నాయకులతోపాటు కుల సంఘాల నాయకులను ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి రాజేందర్, సిపిఐ పార్టీ కర్ణం రాజన్న, సిపిఎం ఆమెడ నాగయ్య, భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి, దొమ్మటి ప్రవీణ్ కుమార్, ఎండి మదర్, బోడ లక్ష్మణ్, బీమా నాయక్, నీరుడు సామేల్ తదితరులు హాజరై చర్చించారు.

జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-గూడూరు

మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే మహబూబాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్వేత ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మహబూబాబాద్ మహిళా కళాశాల ప్రారంభించినట్లు తెలిపారు ఈ విద్యా సంవత్సరంలో బి.ఎ, గ్రూపులో ఈపిహెచ్,బీకాం గ్రూప్‌లో సిఎ, బీఎస్సీ గ్రూపులో ఎంపీసీఎస్, బిఎస్సి గ్రూపులో బిజెడ్సి పై కోర్సులో ప్రవేశాలకు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏడాది ప్రారంభమయ్యే కళాశాలలో విద్యార్థినీలకు అన్ని సౌకర్యాలు భోజనం హాస్టల్ వసతి నోట్ పుస్తకాలు యూనిఫామ్ ఉచితంగా అందజేయబడునని పేర్కొన్నారు. కావున ఆసక్తిగల విద్యార్థినిలు తాత్కాలికంగా గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో అందజేయాలని సూచించారు. లేదా 9966384839 నెంబర్ సంప్రదించవచ్చునని కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థినీల నుండి దరఖాస్తులకు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర

స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు శుక్రవారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్దవంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీ సీఈవో రమాదేవి, డీఎల్పీఓ షర్ఫుద్దీన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని రగిలించేలా స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు.

మండలంలో ఎమ్మెల్యే రెడ్యా పర్యటనలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

నేటి నుండి మండలంలోని ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయబడతారని బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటరెడ్డి, మురళీధర్ రెడ్డి, ధారాసింగ్ గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. 2న విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, మాల్యాతండా, చిన్నగూడూరు, రామచంద్ర తండా, చేపూరి తండా, యాదవనగర్ గ్రామాలలో పర్యటించనున్నారు అని అన్నారు. 4న గుండంరాజుపల్లి, పగిడిపల్లి, బాబోజి తండా, 5న మేఘ తండా, చిన్నజేజతండా, లాకావత్‌తండా, జయ్యారం, మన్నెగూడెం, మంగోళిగూడెం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి అవకాశం

నవతెలంగాణ-గార్ల

ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు మహబూబాబాద్ అదాలత్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ద్వారా కేసుల రాజీకి అవకాశం కల్పిస్తుందని ఎస్సై బానోత్ వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు తదితర రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులను ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో ఇరువురు కలిసి రాజీపడి కేసులు లేకుండా చేసుకునే వెసులుబాటు కల్పించిందని ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి పిర్యాది దారులు, నేరస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునే ఫిర్యాదు దారుడు,నేరస్తులు ఇరువురు ఆధార్ కార్డుల తో మహ-బాద్ అదాలత్ కోర్టుకు హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాలకు ఎస్సై బానోత్ వెంకన్న సెల్ 8712656974, కోర్టు కానిస్టేబుల్ బి.వెంకన్న సెల్ 9700841858ను సంప్రదించాలని కోరారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర



క్షణికావేశంలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ.. తమ విలువైన సమయాన్ని జీవితాన్ని కోల్పోతున్న కక్షిదారులు సత్వర న్యాయం కోసం నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కోర్టు కేసుల్లో ఉండి తిరుగుతున్న ఇరు వర్గాల కక్షిదారులు తమ ఆసక్తి మేరకు కేసులను పరిష్కరించుకోవాలనే భావన ఉంటే లోక్ అదాలత్‌లో రాజీపడవచ్చునని పేర్కొన్నారు. ఇరువర్గాలు పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోచ్చునని తెలిపారు. రాజీ మార్గమే రాజా మార్గం అన్నారు.

పెద్దమ్మ తల్లి గుడికి ఎమ్మెల్యే భూమి పూజ

నవతెలంగాణ-నరసింహులపేట

దంతాలపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, డోర్నకల్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు డియస్ రవిచంద్ర, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ధర్మారకు వేణు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం గిరిపురం గ్రామ శివారు ఇటుకలగడ్డతండాలో శుక్రవారం కేవీకే మల్యాల శాస్త్రవేత్తలతో పంటలను పరిశీలించారు. పంటలలో చీడ పీడలు నీటి ఎద్దడికి మిరప తోటలు వేరు కుళ్ళు వాతావరణంలో వేడికి మిరప తోటలు ఎండి పోయి తోట చనిపోవడం జరుగుతుందని గుర్తించారు. రైతులు దానిని గమనించి తోటకు నీళ్ల తడి సాయంత్రం 6గంటల తరువాత గాని ఉదయం 10గంటలలోపు నీళ్లుకట్టు కోవాలి. అయినా కూడా చనిపోతే సాధారణంగా బ్లుకాపర్ 2 గ్రాముల లీటర్ నీటికి హుమిక్ ఆసిడ్ 1 లీటర్ లేదా థైయో ఫ్యానిడ్ మెథ్యల్ 1.5 గ్రాముల లీటర్ మందును మొక్క అడుగు భాగంలో పోసుకోవాలి. ఈ ప్రోగ్రాంలో మల్యాల వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి. క్రాంతికుమార్, జి రాంబాబు, ఏడిఏ కె.శోభనబాబు, మండల వ్యవసాయ అధికారి బి.వీరాసింగ్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీఏఏల వేతనాల పెంపు హర్షణీయం : సంధ్య

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల వేతనాలు పెంచుతూ జీవో విడుదల చేయడం హర్షణీయమని ఆ సంఘం మండల అధ్యక్షురాలు సంధ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డీఆర్డీఏ (సెర్ప్) వెలుగు కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వీఓఏలకు ప్రతి నెల వేతనాలు తీసుకునేలా అవకాశం కల్పిస్తూ వేతనాలు పెంచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శోభ, కోశాధికారి మేనక దేవి, కార్యాలయ సిబ్బంది నూకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మరిపెడ

వివోఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్) గౌరవ వేతనాన్ని పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి వివోఏలు పాలాభిషేకం శుక్రవారం మరిపెడ వెలుగు మండల కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివోఏల సంఘం మండల అధ్యక్షుడు రాంపెల్లి వెంకన్న మాట్లాడుతూ 3900 రూపాయల నుండి 5000 వరకు ప్రభుత్వ గౌరవ వేతనం ఇస్తున్నారని 8000 రూపాయల జీతం పెంచడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పచ్చిపాల మౌనిక, కోశాధికారి వనం పద్మ, సహాయ కార్యదర్శి జె. శాంతి గౌరావ సలహాదారు కొండూరు వెంకన్న, పి.పద్మ, బి.బిక్షమమ్మ, డి.రాధ, డీ.సు భద్రా, వైసుధ, సునీత, వసంత, మోతిలాల్, బి.వెంకన్న, ఎల్.మహేష్, మాహేశ్వరి, గీత, రజిత, భార్గవి, అరుణ, సువార్త, లలిత, సుజాత, మహిత తదితరులు ఉన్నారు.

సీపీఎస్ రద్దుకై తహసీల్దార్లకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల శాఖల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల్లో సిపిఎస్‌ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తహసీల్దారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టీపీయూఎస్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమ నరసయ్యా చారి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల బాధ్యులు శ్రీనివాస్, రాజు, మధుబాబు, సామల రమేష్, ఉపాధ్యాయులు కోటి, రమేష్ తదిరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

కాంట్రిబ్యూటర్ పెన్షన్ సిస్టంను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ సిస్టమే అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో ఉపాధ్యాయుల బందం ముక్తకంఠంతో నినాదాలు ఇస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహమాన్, లలిత, విజయ్ రాజ్, నాగేశ్వరరావు, సత్యం, సతీష్, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సతీష్ కుమార్, సోనీ, నాగార్జున, హరిచంద్, సునీత, జ్యోతి, సరోజులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బలరాం నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టణానికి చెందిన ట్రాన్స్‌పోర్ట్ గుమస్తా ఎండి హుస్సేన్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కేసముద్రం మండల విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన తోట ఉప్పలయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన అబ్బాగాని వీరస్వామి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి, విలేజ్ గ్రామ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మసాది శ్రీనివాస్, ధనసరి ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, మేజర్ గ్రామపంచాయితీ వార్డు సభ్యులు తరాల సుధాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బోడ విక్కి నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, వైస్ ప్రెసిడెంట్ కత్తెర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, మైనారిటీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎండి అమీర్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు మల్లేష్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు కముటం సురేందర్, సీనియర్ నాయకులు లక్కాకుల నరసయ్య,వెంకన్న, నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, ఇమ్రాన్, సేవాల్, సమీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. శుక్రవారం కమిషనర్ శానిటేషన్ పర్యవేక్షణ చేశారు. తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు, అన్నారం రోడ్డు, హరిపిరాల రోడ్డు, మహబూబాబాద్ రోడ్డు, కంటాయ పాలెం రోడ్డు వ్యాపారస్తులందరూ రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వ్యాపారులు ఫుట్ పాత్ ఆక్రమించ రాదని, వ్యాపారులు అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ తమకు తామే తొలగించుకోవాలని లేనియెడల మున్సిపాలిటీ సిబ్బందిచే తొలగించి జరిమానా విధించబడుతుందనారు. మున్సిపాలిటీ చెత్త బండి మీఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినట్లయితే జరిమానా విధించబడుతుంన్నారు. రోడ్ పైన వస్తే సంబంధించిన వారికి జరిమానా విధించబడుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.